ప్రజాశక్తి

శుక్రవారం 11 జులై 2025 8 పేజీలు

ప్రకాశం

బాపట్ల

మ్యానుఫ్యాక్చరింగ్ జోన్ ఏర్పాటుకు

1800 ఎకరాల భూసేకరణ

- ఎకరాకు రూ.18 లక్షలు రైతులకు ఇచ్చేలా ధర నిర్ణయం
- కలెక్టర్ వెంకటమురళి

మాట్లాడుతున్న కలెక్టర్ జె.వెంకట మురళి

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

అద్దంకి నియోజకవర్గంలో రెన్యువబుల్ ఎనర్జీ మ్యానుఫ్యాక్చరింగ్ జోన్ (ఆర్.ఈ.ఎం.జెడ్) స్థాపనకు కావలసిన భూమి కొనుగోలుకు ఎకరాకు రూ.18 లక్షలు ధర నిర్ధారించినట్లు కలెక్టర్ జె.వెంకటమురళి తెలిపారు. గురువారం స్థానిక కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాల్లో రైతులతో ఆయన జిల్లా స్థాయి కమిటీ సమావేశం నిర్వహించారు. బల్లికురవ, సంతమాగులూరు మండలాల్లో రెన్యువబుల్ ఎనర్జీ మ్యానుఫ్యాక్చరింగ్ జోన్ ఏర్పాటుకు ప్రభుత్వం ఆమోదించిందని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెన్యువల్ ఎనర్జీ మ్యానుఫ్యాక్చరింగ్ జోన్ ఏర్పాటుకు అద్దంకి నియోజకవర్గంలోని బల్లికురవ, సంతమాగులూరు మండలాల్లోని కుందుర్రు, మామిళ్ళపల్లి, మక్కినవారిపాలెం, గుడిపాడు గ్రామాలలో మ్యానుఫ్యాక్చరింగ్ జోన్ ఏర్పాటుకు కావలసిన భూమిని కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం అనుమతి ఇచ్చిందన్నారు. మ్యానుఫ్యాక్చరింగ్ జోన్ ఏర్పాటుకు 1800 ఎకరాల భూమిని కొనుగోలు చేసేందుకు నిర్ణయించినట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ నిర్దేశించిన ధరకు రైతులందరూ అంగీకారం తెలియజేశారు. ఇందుకు జిల్లా కలెక్టర్ రైతులందరికీ అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో చీరాల రెవిన్యూ డివిజన్ అధికారి చంద్రశేఖర్, ఉప కలెక్టర్ లవన్న, బల్లికురవ మండల రెవెన్యూ అధికారి ఎం.రవినాయక్, సంతమాగులూరు మండల రెవెన్యూ అధికారి కె. రవిబాబు, రెన్యువబుల్ ఎనర్జీ మ్యానుఫ్యాక్చరింగ్ జోన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శివ శంకర్‌నాయుడు పాల్గొన్నారు.

వర్జీనియా పొగాకు రైతు

గోడు పట్టదా.?

- పాలక పక్షమంతా బర్లీ రైతులపైనే దృష్టి
- వేలంలో కొనసాగుతున్న వ్యాపారుల దోపిడీ
- ఏ మాత్రం పట్టించుకోని జిల్లా ప్రజాప్రతినిధులు

మద్దిపాడులో పొగాకు వేలాన్ని పరిశీలిస్తున్న ఇన్‌ఛార్జి కలెక్టర్ గోపాలకృష్ణ (ఫైల్)

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

పొగాకు పంట ఇప్పుడు రెండు రకాలుగా మారింది. గతంలో లేదు. రెండేళ్ల నుంచి బర్లీ సాగు పెరిగాక ఈ పరిస్థితి వచ్చింది. ఇప్పటివరకూ వర్జీనియా పొగాకు పంట కీలకంగా ఉంది. గతంలో సాగు చేసి వదిలేసిన బర్లీని అనివార్యంగా వ్యాపారులే ఇటీవల ప్రోత్సహించారు. ఇప్పుడు దీని సాగు గణనీయంగా పెరిగింది. మార్కెట్‌లో బర్లీ కూడా కీలక పంటగా మారింది. అయితే పొగాకు మార్కెట్‌లో రెండు రకాల పంటలకు ఒడిదుడుకులు తప్పడం లేదు. గిట్టుబాటు ధరల కోసం రైతులు రోడ్డెక్కుతున్నారు. అయితే బర్లీ ఎక్కువగా బాపట్ల జిల్లాలో పండించారు. ఉమ్మడి ప్రకాశంలో చూస్తే అద్దంకి, పర్చూరు నియోజకవర్గాల్లోనూ ఎక్కువగా ఉంది. ఈ ఏడాది మార్కెట్‌లో ధరల సంక్షోభం తలెత్తింది. గతేడాది క్వింటా రూ.18 వేలు ధర పలికిన బర్లీ పొగాకు రూ.ఐదారు వేలకు పడి పోవడంతో రైతులు పెద్దఎత్తున ఆందోళనలు చేపట్టారు. రైతుసంఘం బాపట్ల జిల్లాలో బర్లీ రైతుల కోసం ఆందోళన చేపట్టింది. పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావుతో పాటు మంత్రి గొట్టిపాటి రవికుమార్ ప్రతిష్టాత్మకంగా తీసుకుని మార్క్‌ఫెడ్‌ను రంగంలోకి దించారు. అక్కడ కొన్ని కేంద్రాలు పెట్టి కొనుగోలు చేయిస్తున్నారు. మంత్రులు, ఎమ్మెల్యేలు కేంద్రాలను తనిఖీ చేస్తున్నారు. ఏదేమైనా అక్కడ కొంత ఊరట కలిగింది. కొనుగోళ్లలో వేగం లేదని రైతులు ఆరోపిస్తున్నారు. ఏదేమైనా అక్కడ మార్క్‌ఫెడ్ రంగంలోకి రావడం రైతులకు మేలు జరిగింది. అన్ని వైపుల నుంచి ప్రయత్నాలు జరిగాయి. దాని ఫలితమే మార్కెట్‌లో రైతులకు కొంత వెసులుబాటు వచ్చింది. ఇక ప్రకాశం, నెల్లూరు జిల్లాల్లో పండించే వర్జీనియా పొగాకుకూ గిట్టుబాటు ధరల్లేవు. వ్యాపారులు సిండికేట్‌గా మారారు. రైతులను నిలువునా దోచుకుంటున్నారు. ఎవరూ పట్టించుకోవడం లేదు. వైసిపి అధినేత జగన్ పొదిలిలో వేలం కేంద్రాన్ని సందర్శించారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు త్రోవగుంట ▶ 2లో

బాలికలకు సైకిళ్లు అందజేస్తున్న మంత్రి గొట్టిపాటి, కలెక్టర్ వెంకటమురళి

మన పిల్లలే.. మన దేశ సంపద

మంత్రి గొట్టిపాటి ▶ 4లో

పెండింగ్ కేసులు పరిష్కరించాలి: ఐజి

3లో ▲

ఏసీబీకి చిక్కిన సబ్‌రిజిస్ట్రార్

- రూ.35 వేలు లంచం తీసుకుంటుండగా పట్టివేత

ఏసీబీకి చిక్కిన సబ్‌రిజిస్ట్రార్ కృష్ణమోహన్

ప్రజాశక్తి-గిద్దలూరు, చీరాల

గిఫ్ట్ డీడ్ చేసేందుకు డబ్బులు డిమాండ్ చేసిన గిద్దలూరు సబ్‌రిజిస్ట్రార్ ఎన్.కృష్ణమోహన్‌ను ఏసీబీ అధికారులు గురువారం సాయంత్రం రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. గిద్దలూరు పట్టణానికి చెందిన ఖాదర్ బాషా తన తల్లికి చెందిన ఇంటిని తనకు గిఫ్ట్‌డీడ్ చేయాలని కోరగా ప్రభుత్వ చలానా కాకుండా అదనంగా తనకు రూ.50 వేలు లంచంగా ఇవ్వాలని సబ్‌రిజిస్ట్రార్ కృష్ణమోహన్ డిమాండ్ చేశారు. రూ.35 వేలు ఇస్తానని రిజిస్ట్రార్ చేయాలని కోరారు. అయితే డాక్యుమెంటు సక్రమంగా ఉన్నప్పటికీ లంచం ఇవ్వడం ఇష్టం లేని ఖాదర్‌భాషా ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. ఏసీబీ వారి సూచనల మేరకు గురువారం ఖాదర్‌బాషా రూ.35 వేలను స్థానిక సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయ వెనుక భాగంలో సబ్ రిజిస్ట్రార్ కష్ణమోహన్‌కు ఇస్తుండగా ఏసీబీ అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకు న్నారు. సబ్ రిజిస్ట్రార్ ఎన్.కృష్ణమోహన్‌ను ఏసీబీ కోర్టులో హాజరుపరుస్తామని ప్రకాశం ఏసీబీ ఇన్‌ఛార్జి డీఎస్పీ సోమన్న తెలిపారు.

చీరాలలోనూ సోదాలు

గిద్దలూరు సబ్‌రిజిస్ట్రార్ ఎన్.కృష్ణమోహన్‌రావు స్వగృహం చీరాల మునుసుబు గారి వీధిలో ఉంది. ఈ ఇంట్లోనూ ఏసీబీ అధికారులు గురువారం సోదాలు నిర్వహించారు. పలు కీలక పత్రాలను స్వాధీనం చేసుకున్నారు. కుటుంబ సభ్యులను ప్రశ్నించి వివరణలు అడిగి తీసుకున్నారు. దాడుల సమయంలో ఇంట్లో ఖరీదైన మద్యం సీసాలు కూడా అధికారులు గుర్తించారు.

కార్పొరేట్ స్కూళ్లకు ధీటుగా

ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని సౌకర్యాలు

- మెగా పేరెంట్-టీచర్స్ మీటింగ్‌లో మంత్రి స్వామి

పేరెంట్స్‌ను సత్కరిస్తున్న మంత్రి స్వామి

ప్రజాశక్తి-టంగుటూరు

రాష్ట్ర ప్రభుత్వం కార్పొరేట్ స్కూల్స్‌కు ధీటుగా ప్రభుత్వ స్కూల్స్‌ను అభివృద్ధిపరుస్తూ, విద్యార్థులకు కావాల్సిన అన్ని సౌకర్యాలు, సదుపాయాలు కల్పిస్తోందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలాశ్రీ బాల వీరాంజనేయస్వామి తెలిపారు. గురువారం ఉదయం కొండపి నియోజకవర్గం, జరుగుమల్లి మండలం కె. బిట్రగుంటలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో జరిగిన తల్లి దండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి ముఖ్యఅతిథిగా పాల్గొని.. జ్యోతి ప్రజ్వలన చేసి.. కార్యక్రమాన్ని ప్రారంభించారు. తొలుత మంత్రి స్వామి, విద్యార్థులతో కలిసి విద్యాలయం ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో మంత్రి స్వామి మాట్లాడుతూ ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలు అందిపుచ్చుకుని విద్యార్థులు బాగా చదివి జీవితంలో స్థిరపడాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల ను అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్ళే ప్రయత్నంలో ప్రతి ఒక్కరినీ ▶ 2లో

వర్జీనియా పొగాకు రైతు గోడు పట్టదా.?

(మొదటిపేజీ తరువాయి)

వద్ద కేంద్రాన్ని సందర్శించారు. మంత్రులు, పాలకపక్ష ఎమ్మెల్యేలూ పోటాపోటీగా వేలం కేంద్రాలను సందర్శించారు. అయితే ఇక్కడ మాత్రం ఐటీసీ గుత్తాధిపత్యాన్ని ఎవరూ అడ్డుకోలేకపోయారు. ప్రతిపక్ష పార్టీలు, రైతుసంఘాల నేతలు సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకుపోవడం, చర్చగా చేయడం వంటివి చేశారు. అయితే ప్రభుత్వంలో చలనం లేదు. వర్జీనియా పొగాకు రైతులను పట్టించుకునే పరిస్థితి లేదు. సిఎం చంద్రబాబు దీనిపై దృష్టి పెట్టలేదు. దీంతో ఇక్కడ దోపిడీ కొనసాగుతోంది. పోటీ అనేదే లేదు. సగటు ధర రూ.247కు పడిపోయింది. గతేడాది ఉన్న గరిష్టధర కూడా ఈ ఏడాది లేదు. అంతర్జాయంగా ఎగుమతులు లేవని, ఇతర దేశాల్లో పొగాకు పంట ఎక్కువగా పండిందని పలు రకాలుగా కారణాలు చెబుతూ కొనుగోళ్లలో సంక్షోభం సృష్టించారు. ఏటా జరుగుతోన్న తంతే ఇది. దీన్ని అడ్డుకోవడంలో పాలకపక్షం విఫలమైంది. మంత్రి డోలావీరాంజనేయస్వామి కేంద్రాలను సందర్శించారు. ఎమ్మెల్యేలూ మొక్కుబడిగా సందర్శనలు చేపట్టారు. దీని వల్ల ఏం లాభం అన్నదే ప్రశ్న. సమస్యను ప్రభుత్వం దృష్టికి సీరియస్‌గా ఎవరూ తీసుకుపోలేదు. బాపట్ల జిల్లాలో బర్లీపొగాకు సమస్యపై చర్చ బాగా నడిచింది. వ్యవసాయ మంత్రి కూడా మార్టూరు వచ్చారు. ఏదోరకంగా అది ప్రాధాన్యత అంశంగా మారింది. నిధులు కేటాయించి మార్క్‌ఫెడ్‌ను రంగంలోకి దించారు. జిల్లాలో వేలం కేంద్రాల్లో అలాంటి పరిస్థితి కనిపించలేదు. కనీసం వేలం కేంద్రాల తరుపున ఉన్న ప్రతినిధులు కూడా సమస్యను చర్చలోకి తీసుకురాలేకపోయారు. ప్రభుత్వానికి ఎజెండాగా కనిపించలేదు. ఎమ్మెల్యేలకు పట్టలేదు. అందుకే బర్లీ పొగాకుపై రాష్ట్ర ప్రభుత్వం పెట్టిన శ్రద్ధ వర్జీనియా రైతులపై లేదనే విమర్శలున్నాయి. బాపట్ల జిల్లాలో ప్రజాప్రతినిధులు కీలకంగా తీసుకొని నిరంతరం పర్యవేక్షించారు. ఇక్కడా పరిస్థితి లేదు. సమర్ధమైన నేతలు లేకనా? సమన్వయం లేకనా? అనేదీ ఆలోచించాలి. జిల్లాలో మంత్రితో పాటు పాలకపక్షానికి ఆరుగురు ఎమ్మెల్యేలు ఉన్నారు. ఎవరూ పొగాకు వేలంలో దోపిడీపై సీరియస్‌గా దృష్టి సారించలేదు. ఫలితంగా పొగాకు రైతులు నష్టపోతున్నారు. ఇంకా నష్టపోయే అవకాశముంది. వేలం ముగిశాక అంతా అప్పులపాలవుతారనడంలో సందేహం లేదు.

ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని సౌకర్యాలు

(మొదటిపేజీ తరువాయి)

భాగస్వాములుగా చేయాలన్నది సీఎం చంద్రబాబు సంకల్పమన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ ప్రత్యేక అధికారి, స్పెషల్ కలెక్టర్ శ్రీధర్, ఆర్‌డిఒ లక్ష్మీప్రసన్న, జిల్లా విద్యాశాఖాధికారి కిరణ్‌కుమార్, మండల ప్రత్యేక అధికారి శ్రీనివాసరావు, సాంఘిక సంక్షేమ శాఖ డిడి లక్మానాయక్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ అర్జున్‌నాయక్, తహశీల్దార్ మురళి, సర్పంచి యాటగిరి నాగరాజ్యం, కస్తూరిబా ప్రత్యేక అధికారి నాదుండ్ల స్రవంతి, జరుగుమల్లి మండల అధ్యక్షులు పోకూరి రవీంద్రబాబు, ఎంపిపి బెల్లం నిర్మల, సత్యన్నారాయణ, బిట్రగుంట గ్రామ అధ్యక్షుడు శివాజీ పాల్గొన్నారు.

వినూత్న రీతిలో కార్మికుల నిరసన

ప్రజాశక్తి -బాపట్ల

మున్సిపల్ ఇంజినీరింగ్ కార్మికులకు కనీస వేతనం రూ.26000 ఇవ్వాలని కోరుతూ గురువారం వినూత్న రీతిలో గురువారం నిరసన తెలిపారు.

ఆకులు తింటూ నిరసన తెలుపుతున్న కార్మికులు

ఆకులు, అలములు తింటూ మునిసిపల్ కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకుడు కె. శరత్ మాట్లాడుతూ మున్సిపల్ ఇంజినీరింగ్ కార్మికులు చాలీచాలని జీతాలతో జీవనం సాగించలేక ఆర్థిక ఇబ్బందులకు లోనవుతూ మైక్రో ఫైనాన్స్‌ల్లో అప్పులు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఆ అప్పులు తీర్చలేక మానసికంగా భౌతికంగా ఇబ్బందులు పడుతూ అనారోగ్యాల గురవుతున్నారన్నారు. పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలతో కుటుంబ పోషణ భారమవుతుందన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం ప్రతి కార్మికుడికి రూ,26 వేలు కనీస వేతనం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఇంజినీరింగ్ కార్మికులు యూనియన్ జిల్లా నాయకులు రత్నం, నాని,అశోక్, బాపట్ల పట్టణ మున్సిపల్ ఇంజినీరింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు మురళీకష్ణ,హరిబాబు, సాంబి రెడ్డి,ప్రమీల, నరేష్ పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే ధ్యేయం : ఎమ్మెల్యే

ప్రజాశక్తి-భట్టిప్రోలు

స్థానికులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే నక్కా

పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు తెలిపారు. మండల పరిధిలోని చింతమోటు , పెదలంక , పెసర్లంక గ్రామాల్లో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటింటికీ తిరిగి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరిస్తూ కరపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వేమూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ గొట్టిపాటి పూర్ణ కుమారి, టిడిపి యకులు పాల్గొన్నారు.

చీరాల : గత వైసిపి పాలనలో రాష్ట్రం ఆర్థిక సంక్షోభంలో కూర ుకుపోయిందని, ప్రజల ఆశీస్సులతో అధికారులకు వచ్చిన కూటమి ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధి లక్ష్యంగా సంక్షేమ పథకాలను ఇంటింటికీ అందజేస్తుందని ఎమ్మెల్యే ఎంఎం. కొండయ్య అన్నారు సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని 3వ వార్డులోని మసీదు సెంటర్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాలకొండయ్య, యువ నాయ ుకుడు మద్దులూరి గౌరీ అమర్‌నాథ్ ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరిచారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాలకొండయ్య ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలును వివరిస్తూ వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరుతూ సంక్షేమ పథకాల కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆప్కో చైర్మన్ సజ్జ హేమలత, ఎఎంసి చైర్మన్ కౌతరపు జనార్ధన్, మున్సిపల్ కౌన్సిలర్లు పాల్గొన్నారు.

స్థానికులతో మాట్లాడుతున్న చీరాల ఎమ్మెల్యే

అధికారులను నిలదీసిన కూలీలు

ప్రజాశక్తి - పంగులూరు

రోజూ క్రమం తప్పకుండా పనికి వెళ్లినా వారానికి రెండు రోజులే హాజరు వేయడం ఏమిటని తక్కెళ్ళపాడు గ్రామ ఉపాధి కూలీలు అధికారులను నిలదీశారు. పంగులూరు మండల పరిషత్ కార్యాలయంలో గురువారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అక్కడి వెళ్లి తమకు న్యాయం చేయాలని ఎంపిడిఒ స్వరూప రాణిని, తహశీల్దారు సింగారావును కోరారు. ఈ విషయమై గతంలో అధికారులు దష్టికి తీసుకెళ్లినా వారు పట్టించుకోలేదని తెలిపారు. ఈ విషయంపై విచారణ జరిపి తమకు న్యాయం చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ స్వరూప రాణి,

మాట్లాడుతున్న ఎంపీడీవో

తహశీల్దారు సింగారావు మాట్లాడుతూ ఈ ఘటనపై విచారణ జరిపి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. దీంతో కూలీలు వెనుతిరిగారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి తేళ్ల నాగమ్మ, జడ్‌పిటిసి రాయిని ప్రమీల, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, ఎంపిటిసిు పాల్గొన్నారు.

పత్రిక ప్రకటన

శ్రీపొట్టి శ్రీ రాములు నెల్లూరు జిల్లా, ఉలవపాడు మండలం, చాకిచర్ల గ్రామం, ప్రస్తుత నివాసం నెల్లూరు జిల్లా, కావలి టౌన్, శ్రీ రామగిరి వీధి కాపురస్తులు **ఇన్నమూరి వెంకటేశ్వర్లు** కుమారుడు **శ్రీనివాసులు** నాకిచ్చిన సంజాయిషి మేరకు యావన్మందికి తెలియజేయుడమేమనగా, నా క్లయింటు యొక్క సింగరాయకొండ సబ్ రిజిస్ట్రార్ వారి కార్యాలయంనకు సంబందించిన ఒరిజినల్ లింక్ డాక్యుమెంట్లు, నెంబర్లు. **2775/2005 తేది: 26.11.2005** మరియు **1457/2006 తేది 08.05.2006** పోయినవి. కన్పించలేదు. సదరు ఒరిజినల్ లింక్ డాక్యుమెంట్లు ఎవరికైనా దొరికినయెడల ఈ క్రింది అడ్రస్‌కు ఇవ్వగలరు.

సింగరాయకొండ
తేది: 10.07.2025

బక్కముంతల వెంకటేశ్వర్లు
అడ్వకేట్ & పబ్లిక్ నోటరి, సింగరాయకొండ,
ప్రకాశం జిల్లా, ఫోన్: **9948140815**

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో, అద్దంకి

O.S.No: 339/2022

గుంజి నరసింహ తండ్రి వెంకటేశ్వర్లు
సంపత్ నగర్, అంకమ్మ టెంపుల్ దగ్గర,
మార్టూరు టౌన్, బాపట్ల జిల్లా.

పై నంబరు దావాలో మీరు ప్రతివాది అయినందున మీకు ఎన్నిపర్యాయములు కోర్టు నుండి పోస్టు ద్వారా సమన్లు పంపినప్పటికీ తీసుకోనందున కోర్టు వారు ఈప్రకటన జారీ చేసినారు. సదరు హాజరు నిమిత్తం 11-07-2025తేదిన పైన తెలిపిన కోర్టులో నీవు గానీ, నీతరఫు వకీల్ ద్వారా గానీ ఉదయం 10.30 గంటలకు హాజరై నీఆక్షేపణలు తెలుపుకొనేది. లేనిచో నీపరోక్షమున తీర్మానించ బడునని తెలుసుకొనేది

// శ్రీయుత కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

ఇట్లు
షేక్ అబ్దుల్ జబ్బార్
వాది తరపు న్యాయవాది
అద్దంకి, బాపట్ల జిల్లా

నోటీసు

OR-21,R-54(1A)

మహారాజశ్రీ కందుకూరు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

E.P. No: 08/2022
IN
A.R.C. No: 44/2020

మార్గదర్శి చిట్ ఫండ్ ప్రైవేట్ లిమిటెడ్ ఒంగోలు,
రిప్రజెంటెడ్ బై బ్రాంచ్ మేనేజర్
శ్రీ కె.నాగేశ్వరరావు ....డి.హెచ్.ఆర్.
మరియు
1.చిమట కిషోర్ వగైరాలు ..... JDRs

To,
J.D.R -6
చిమట నాగేశ్వరమ్మ
W/o. రామచంద్రయ్య
H.No:7-192, సాయిబాబా దేవాలయం,
ఎదురుగా, సింగరాయకొండ (Po &Md)
ప్రకాశం జిల్లా

పై ఇ.పిలో డి.హెచ్.ఆర్ షెడ్యూలు దాఖలా ఆస్తిని జప్తుచేసి వేలం వేయమని కోరగా కోర్టు వారు మీకు Order 21 Rule 54(1A) నోటీసు నిమిత్తం తేది 24-07-2025కి వాయిదా వేసినారు. కావున ఆరోజు ఉదయం 10.30ని.లకు మీరు స్వయంగా గాని లేదా న్యాయవాది ద్వార కాని పైకోర్టులో హాజరై అక్షేపణలు ఉన్న యెడల పైకోర్టు వారికి తెలుపు కోవలసినది. లేనియెడల మీపరోక్షమున తీర్మానించ బడునని తెలియ చేయటమైనది.

వాయిదా తేది : 24-07-2025.

ఇట్లు
కొల్లూరి వెంకట నరసింహారావు
డి.హెచ్.ఆర్ తరపు న్యాయవాది,
కందుకూరు

పత్రికా ప్రకటన

మహారాజశ్రీ అద్దంకి సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

I.P. No: 21/2022

Between :
బండి రామ సుబ్బారావు ...పిటిషనర్ /వాది
మరియు
ఓగిరాల పద్మావతి మరియు 22 మంది
... రెస్పాండెంట్స్/ ప్రతివాదులు

6వ రెస్పాండెంట్
సీలం ఇందిరా భర్త శ్రీనివాసరావు
R/o SBI ATM, DNo: 3-1-5, ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ దగ్గర, గద్దలగుంట-2,ఒంగోలు టౌన్

22వ రెస్పాండెంట్
పెంట్యాల నాగేశ్వరరావు తండ్రి శ్రీనివాసరావు
R/o అంకబాబు D.No:2-1-293
గాంధీ బొమ్మ దగ్గర, గద్దలగుంట, ఒంగోలు టౌన్

పై నంబరు I.P పిటిషన్‌లో చెప్పబడిన కోర్టులో I.P పిటిషన్ వేసియున్నారు. నోటీసులు అనేకమార్లు పంపినను తీసుకొనకుండా కాలయాపన చేయు చున్నందున 6, 22 వ రెస్పాండెంట్స్ /ప్రతివాదులకు కోర్టు వారు ఈ పత్రిక ప్రకటన ద్వారా నోటీసులు ఇచ్చియున్నారు. తేది 21-07-2025న కోర్టు వారు నోటీసులు నిమిత్తం వాయిదా వేసియున్నారు. పై తేదీన ఉదయం 10:30 గంటలకు మీరు స్వయంగా గాని వకీలద్వారా గాని హాజరై మీఆక్షేపణలు తెలుపు కొనేది. లేనియెడల మీపరోక్షమందు ఐపి తీర్మానించ బడునని తెలుసుకొనేది.

// శ్రీ కోర్టు వారి అనుమతితో //

అద్దంకి ఇట్లు
తేది : 10-07-2025 **కాకాని లక్ష్మీనాగేశ్వరమ్మ**
ఎం.ఏ.,ఎల్.ఎల్.బి
పిటిషనర్ తరుపు అడ్వకేట్,
అద్దంకి

దావా సమను

మహారాజశ్రీ పర్చూరు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

OS No :32/2025

Between:-
గొట్టిపాటి శ్రీనివాసరావు ....వాది
మరియు
మువ్వల సుబ్రమణ్యం ....ప్రతివాది

To
మువ్వల సుబ్రమణ్యం
S/o ఆంజనేయులు డోర్ నెం.12-31,
పర్చూరు, బాపట్ల జిల్లా,

పై నంబరు గల దావాను మీ పై దాఖలు చేసి మీకు ఎన్నిమార్లు దావాసమన్లు పంపిననూ చేరనందున ఈప్రకటన ద్వారా మీకు తెలియ జేయునది ఏమనగా ది.23-07-2025న ఉదయం 10-30ని.లకు వాయిదా ఉన్నందున మీరు స్వయముగా గానీ వకీలు గారి ద్వారా గానీ పైకోర్టు వారి ఎదుట హాజరయి మీ ఆక్షేపణలు తెలుపుకొన వలసినది. లేని యెడల మీపరోక్షము నందు దావాను విచారించి తీర్మానించబడును.

// శ్రీకోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

వాయిదా తేది : 23-07-2025

ఇట్లు
రావి సత్యనారాయణ
రావి శ్రీనివాసరావు
CH శ్రీరమణి
న్యాయవాదులు, పర్చూరు

దావా సమను

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు,అద్దంకి

OS No : 189/2024

Between:-
కెనరా బ్యాంకు మార్టూరు బ్రాంచ్ ..... వాది
మరియు

ముప్పాళ్ళ శ్రీనివాసరావు వగైరాలు .... ప్రతివాదులు

To
D1) ముప్పాళ్ళ శ్రీనివాసరావు
S/o ఆంజనేయులు డోర్ నెం.2-111,
నాగరాజుపల్లి, మార్టూరు మండలం, బాపట్ల జిల్లా,

పై నంబరు గల దావాను మీపై దాఖలు చేసి మీకు ఎన్నిమార్లు దావా సమన్లు పంపిననూ చేరనందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియ జేయునది ఏమనగా ది.30-07-2025 న ఉదయం 10-30ని.లకు వాయిదా ఉన్నందున మీరు స్వయముగా గానీ వకీలు గారి ద్వారా గానీ పై కోర్టువారి ఎదుట హాజరయి మీఆక్షేపణలు తెలుపుకొనవలసినది. లేని యెడల మీపరోక్షము నందు దావాను విచారించి తీర్మానించబడును.

// శ్రీకోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

వాయిదా తేది :- 30-7-2025

ఇట్లు
రావి సత్యనారాయణ
న్యాయవాది,పర్చూరు
వజ్రాల అంజిరెడ్డి
న్యాయవాది, అద్దంకి

నోటీసు

ఒంగోలు ప్రిన్సిపల్ జిల్లా జడ్జి వారి కోర్టులో

TOP 9/2025

వల్లెపు అంకమరావు .... పిటిషనరు
మరియు
బాగబత్తిన మురళీకృష్ణయ్య ...రెస్పాండెంట్

To
బాగబత్తిన మురళీకృష్ణయ్య
S/o రఘురామయ్య వ్యాపారం,
బిగ్ మాస్కో వెనకవైపున, రంగుతోట, ఒంగోలు.

పైనెంబరున పిటిషనరు ఒంగోలు మూడవ అదనపు జూనియర్ సివిల్‌జడ్జి వారికోర్టు నుండి OS 525/22 దావా ను ఒంగోలు అదనపు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టుకు ట్రాన్స్ ఫర్ చేసి OS 130/22 దావాతో జాయింట్ ట్రైలు నిమిత్తము పిటిషన్ దాఖలు చేసి మీకు ఎన్ని పర్యాయములు నోటీసు పంపిననూ జారీ కానందున మీనోటీసు నిమిత్తం తేది:24-07-2025 కి వాయిదా వేసిఉన్నారు కావున ఆరోజు మీరు స్వయంగా గాని లేదా మీ లాయర్ ద్వారా కానీ ఉదయం 10.30 నిమిషాలకు పై కోర్టు వారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను లేనియెడల TOP మీపరోక్షమున తీర్మానించబడనని తెలియ జేయడమైనది

వాయిదా తేదీ : 24-07-2025

ఇట్లు
కరవది రాఘవరావు
పిటిషన్ తరపు న్యాయవాది
ఒంగోలు, ప్రకాశం జిల్లా

ప్రజాశక్తి
శుక్రవారం 11 జూలై 2025
3

సిబ్బందికి షోకాజ్ నోటీసులు

ప్రజాశక్తి-కనిగిరి

కనిగిరి ఎంపిడివో ఓ.ప్రభాకర్ శర్మ గురువారం కనిగిరి మండలంలోని చల్లగిరగల సచివాలయాన్ని తనిఖీ చేశారు. ఆ సమయంలో ఎటువంటి అనుమతులు లేకుండా, రిజిస్టర్లో నమోదు చేయకుండా విధులకు గైర్హాజరైన పంచాయతీ కార్యదర్శి జిలాని భాష, మహిళా పోలీస్ ఎం నాగేశ్వరి, వెల్ఫేర్ అసిస్టెంట్ బి.శివకృష్ణ, వెల్ఫేర్ అసిస్టెంట్ వి.బాజీలకు ఆయన షోకాజ్ నోటీసులను జారీ చేశారు. శుక్రవారం సాయంత్రంలోపు మండల పరిషత్ కార్యాలయంలో సంజాయిషీ తెలుపుకోవాలని ఆదేశించారు. విధులు పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

అదృశ్యమైన బాలుడు హత్య..?

పొలంలో లభ్యమైన లక్షిత్ మృతదేహం

ప్రజాశక్తి-కంభంరూరల్

మండలంలోని లింగోజీపల్లెలో రెండు రోజుల కిందట అదృశ్యమైన మూడేళ్ల పొదిలి లక్షిత్ అనే బాలుడి మృతదేహం గురువారం ఉదయం సూరేపల్లి గ్రామ సమీపంలోని పొలాలలో లభ్యమైంది. గురువారం చిన్నారి మృతదేహాన్ని చూసిన గ్రామస్తులు పోలీసులకు సమాచారం అందించారు. సిఐ కె మల్లికార్జునరావు, ఎస్సై బి.నరసింహారావులు సంఘటనా స్థలానికి చేరుకుని వైద్యాధికారులతో పొలంలోనే పోస్టుమార్టం నిర్వహించారు. బాలుడి మృదేహంపై గాయాలు ఉన్నట్లు సమాచారం. తండ్రి పొదిలి శ్రీనివాస్ చెన్నైలోని ఓ ప్రైవేటు కంపెనీలో సాఫ్ట్వేర్ ఉద్యోగం చేస్తున్నాడు. తల్లి సురేఖ రెండు నెలల కిందట ఆడ శిశువును ప్రసవించినట్లు సమాచారం. లక్షిత్ తల్లిదండ్రులకు ఎవరితో ఎటువంటి వివాదాలు గానీ రాజకీయ విభేదాలు గానీ లేనట్లు గ్రామస్తులు తెలిపారు. మృతుడు లక్షిత్ మృతిపై పోస్టుమార్టం రిపోర్టులో తేలవచ్చని ఎస్ఐ బి.నరసింహారావు తెలిపారు.

ఇంటి నుంచి మంటలు వస్తున్న దృశ్యం

ఈదుమూడిలో అగ్ని ప్రమాదం

రూ.10 లక్షలు ఆస్తి నష్టం

ప్రజాశక్తి-నాగులుప్పలపాడు

మండలంలోని ఈదుమూడి గ్రామంలో షార్ట్ సర్క్యూట్తో అగ్ని ప్రమాదం జరిగిన సంఘటన గురువారం జరిగింది. వివరాల మేరకు.. పూసపాటి కృష్ణమూర్తికి చెందిన పెంకు టింట్లో విద్యుత్ షార్ట్ షర్క్యూట్తో ఒక్క సారిగా మంటలు వ్యాపించాయి. ఇంట్ల ఉన్న రూ.50 వేల నగదు, ద్విచక్ర వాహనంతో పాటు 10 బస్తాలు ధాన్యం, 10 సవర్ల బంగారం తో సహా వస్తువులన్నీ పూర్తిగా కాలి బూడిదయ్యాయి. ఫైర్ సి బ్బంది మంటలు అదుపు చేసినప్పటికీ ప్రయోజనం లేకుండా పోయింది. దీంతో రూ.10 లక్షల మేర నష్టపోయామని బాధితులు తెలిపారు.

వెంటనే వస్తానని వెళ్లి.. తీరంలో శవమై..

యువకుడు అనుమానాస్పద మృతి

చీరాల ఐక్యనగర్లో విషాదం

ప్రజాశక్తి-చీరాల

శరత్ (ఫైల్)

వెంటనే వస్తానని ఇంటి నుంచి వెళ్లిన యువకుడు సముద్ర తీరంలో అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన సంఘటన బాపట్ల పరిధిలోని కప్పల వారిపాలెం, నాగరాజు కాలవ సమీపం లోని తీరంలో బుధవారం జరిగింది. అందిన వివరాల మేరకు.. చీరాల మున్సిపల్ పరిధిలోని 33వ వార్డు ఐకనగరంలో నివాసం ఉంటున్న గొర్రెపాటి శరత్ (21) ఇంటర్ వరకు చదివాడు. ఇంటి వద్దనే ఉం టున్న ఆ యువకుడు ఈ నెల 7న బంధువులతో కలిసి రామాపురం తీరంలో ఉన్న ఓ రిసార్ట్లో సిమెంట్ పనికి వె ళ్లాడు. అయితే పని నుంచి ఇంటికి తిరిగి వచ్చిన ఆ

శరత్ మృతదేహం

యువకుడు కుటుంబ సభ్యులకు ఇప్పుడే వస్తాను అని బయ టకు వెళ్ళాడు. అంతే ఇక ఇంటికి రాలేదు. దీంతో ఆందోళన చెందిన కుటుంబ సభ్యులు స్థానిక రెండవ పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. సోషల్ మీడియా వాట్సాప్ గ్రూపు ల ద్వారా సమాచారాన్ని బంధువులకు స్నేహితులకు పం పించారు. ఈ నేపథ్యంలో బాపట్ల రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గుర్తు తెలియని యువకుని మృతదేహం తీరంలో కొట్టుకొని ఒడ్డుకు వచ్చినట్లు సమాచారం అందడంతో కు టుంబ సభ్యులకు ఫోన్ ద్వారా సమాచారం అందించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఏరియా వైద్యశాలకు తరలించారు. దీంతో కుటుంబ సభ్యులు పరిశీలించి మృతదే హం తమ కుమారుడేనని నిర్ధారించుకొని పోస్టుమార్టం అ నంతరం మతదేహాన్ని ఐక్యనగర్కు తీసుకువచ్చారు. కుటుం బసభ్యుల ఫిర్యాదు మేరకు బాపట్ల రూరల్ పోలీసులు అను మానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నా రు. ఇదిలా ఉండగా ఇంటి నుంచి వెళ్లిన తన కుమారుడిని స్నేహితులు ద్విచక్ర వాహనంపై తీసుకువెళ్లినట్లు, రామాపురం తీరంలో కొందరికి కనిపించినట్లు సన్నిహితులు చెబుతున్నారని తమ కుమారుడు ఆత్మహత్య చేసుకునే పిరికివాడు కాదని వాస్తవాలు పోలీసులు విచారించి తెలియజేయాలని కుటుంబ సభ్యులు కోరుతున్నారు. చేతికి అంది వచ్చిన కుమారుడు మత్యు ఒడికి చేరడంతో కుటుంబ సభ్యులు తల్లడిల్లిపోతున్నారు. దీంతో ఐక్య నగర్లో విషాద ఛాయలు అలముకున్నాయి.

ఇంటి చుట్టూ తిరుగుతున్న డాగ్ స్క్వాడ్

తాళం వేసి ఉన్న ఇంట్లో చోరీ

ప్రజాశక్తి-శింగరాయకొండ

శింగరాయకొండ పంచాయతీ పరిధిలోని ప్రశాంతి థియే టర్ ఎదురు బజారులో గురువారం చోరీ జరిగింది. పఠాన్ రఫీ అనే వెల్డింగ్ మేస్త్రి నివాసంలో మొహరం పండగ సందర్భంగా ఊరికి వెళ్లి తిరిగి వచ్చాక గురువారం తాళాలు పగలగొట్టి ఉన్నాయి. ఇంట్లో బీరువా సైతం పగలగొట్టి ఉండడంతో పరిశీలించగా లక్ష పదివేల రూపాయలు నగదు, రెండు జతలు వెండి పట్టీలు అపహరణకు గురైనట్లు తెలిపారు. పోలీసులకు ఫిర్యాదు చేయడంతో క్లూజ్ టీం సిబ్బంది వేలిముద్రలు తీసుకున్నారు. అదే డాగ్ స్క్వాడ్ను రంగంలోకి దించి పరిశీలిస్తున్నారు.

రికార్డులను పరిశీలిస్తున్న ఐజి సర్వశ్రేష్ఠ త్రిపాఠి

పెండింగ్ కేసులు పరిష్కరించాలి

గుంటూరు రేంజ ఐజి సర్వ శ్రేష్ఠ త్రిపాఠి

ప్రజాశక్తి-కొండపి

వార్షిక తనిఖీల్లో భాగంగా గురువారం గుంటూరు రేంజ్ ఐజి. సర్వ శ్రేష్ఠ త్రిపాఠి , జిల్లా ఎస్పీ ఏ.ఆర్ దామోదర్తో కలిసి కొండేపి పోలీస్ స్టేషన్లను తనిఖీ చేశారు. ముందుగా సిబ్బంది నుంచి గౌరవ వందనం స్వీకరించి, పోలీస్ స్టేషన్ యొక్క పరిసర ప్రాంతాలను, పోలీస్ స్టేషన్ నిర్వహిస్తున్న విధానాన్ని పరిశీలించారు. పోలీస్ స్టేషన్లలో నిర్వహిస్తున్న ఎవిఐఆర్ ఇండెక్స్, కేసు డైరీలను, రిజిస్టర్లు, పలు రికార్డులన్నీ క్షుణ్ణంగా పరిశీ లించి రికార్డులను ఎప్పటికప్పుడు అప్డేట్గా ఉంచుకో వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కనిగిరి డిఎ స్పీ సాయి ఈశ్వర్ యశ్వంత్, కొండేపి సిఐ సోమశేఖర్, ఎస్సైలు ప్రేమ్ కుమార్, రమేష్ బాబు ఉన్నారు.

హనుమంతునిపాడు: సాధారణ పర్యటనలో భాగంగా ఐజి త్రిపాఠి హనుమంతుని మండల పోలీస్ కార్యాలయాన్ని గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా త్రిపాఠి మాట్లాడుతూ హనుమంతుని పాడు మండల పోలీస్ కార్యాలయం నిర్మాణ దశలో ఉందని త్వరలో పూర్తిచేసి పోలీస్ కార్యాలయాన్ని హనుమంతులపాడు మండల కేంద్రానికి తరలించేందుకు చర్యలు చేపట్టాలని పోలీస్ కార్యాలయం సిబ్బందికి ఆదేశించారు. అనంతరం పెండింగ్ కేసుల రికార్డులను పరిశీలించారు. వీరి వెంట జిల్లా ఎస్పీ దామోదర్, కనిగిరి డి.ఎస్.పి సాయి ఈశ్వర్ స్వాంత్, కనిగిరి సిఐ ఖాజావలి, హనుమంతునిపాడు ఎస్సై కె మాధవరావు, కనిగిరి ఎస్సై టి శ్రీరామ్, తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే అశోక్ రెడ్డి పరామర్శ

ప్రజాశక్తి-కంభం రూరల్

మండలంలోని లింగోజిపల్లి గ్రామానికి చెందిన చిన్నారి లక్షిత్ అనుమానస్పద మృతిపై గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తు ముల అశోక్ రెడ్డి తీవ్ర విచారం వ్యక్తం చేశారు. రెండు రోజుల క్రితం అంగన్వాడి కేంద్రానికి వెళ్ళిన బాలుడు అదృ శ్యం కావడంతో తల్లిదండ్రులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు విచారణ చేపట్టారు. రెండు రోజుల తర్వాత సూరేపల్లి గ్రామ సమీపంలోని పొలాలలో బాలుడి మృత దేహం కనిపించింది. బాలుడి మృతితో గ్రామస్తులు కుటుం బ సభ్యులు శోకసముద్రంలో మునిగిపోయారు. జరిగిన దారుణ సంఘటనపై సమాచారం అందుకున్న ఎమ్మెల్యే అశోక్ రెడ్డి గురువారం సంఘటన జరిగిన స్థలానికి చేరుకొని, బాలుడి మృతదేహాన్ని పరిశీలించి ఆవేదన వ్యక్తం చేశారు. జరిగిన సంఘటనపై సిఐ మల్లికార్జున నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు. ఇలాంటి ఘటనలు జరగటం చాలా బాధాకరమని, ఇలాంటి దుశ్చర్యకు పాల్పడిన వారిని ఉపేక్షించేది లేదని చట్టపరంగా వారికీ శిక్ష పడేలా చేసి ప్రభుత్వ పరంగా బాధిత కుటుంబానికి న్యాయం చేస్తానని తెలిపారు.

పార్థసారథి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న దృశ్యం

పార్థసారథికి మాజీ మంత్రి సురేష్ నివాళి

ప్రజాశక్తి-కొండపి

మండలంలోని పెరిదేపిలో మృతి చెందిన వైసిపి కార్యకర్త ఐటిసి ఉద్యోగి గంటసపల్లి విజయ పార్థసారథి దశదినకర్మ కార్యక్రమంలో మాజీ మంత్రి సురేష్ పాల్గొని నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో వైసిపి స్టేట్ యూత్ వింగ్ జోనల్ ప్రెసిడెంట్ మారెడ్డి వెంకటాద్రి రెడ్డి, సీనియర్ నాయకులు మండవ మాలకొండయ్య, ఎస్సీ సెల్ కన్వీనర్ విజయరామరాజు, భీమనాధం వెంకటరెడ్డి పాల్గొన్నారు.

కనిగిరి మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి

మున్సిపల్ కమిషనర్ పి.కృష్ణమోహన్ రెడ్డి

ప్రజాశక్తి-కనిగిరి

కనిగిరి మున్సిపాలిటీ పరిధిలోని కొత్తూరులో కనిగిరి నూతన కమిషనర్ పి కృష్ణమోహన్ రెడ్డి గురువారం పర్యటించారు. సైడ్ కాలవలు పూడిక, చెత్తను, చిల్లచెట్లని పరిశీలించారు. బహుళ అంతస్తుల ఇళ్లను పరిశీలించి ఇంటి పనులు చెల్లించని విషయం తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వార్డులలో సమస్యలను గుర్తించి ప్రాధాన్యత క్రమంగా పరిష్కారానికి చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ప్రజలకు మౌలిక వసతులు కల్పించుటకు తన వంతు కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. మున్సిపల్ సిబ్బంది విధులు పట్ల నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని హెచ్చరించారు.

సమస్యలు తెలుసుకుంటున్న కమిషనర్ కృష్ణమోహన్ రెడ్డి

ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు అచ్చాల రవి, తమ్మినేని సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

మాజీ వైస్ ఎంపిపి రంగారావు మృతి

ప్రజాశక్తి-నాగులుప్పలపాడు

రంగారావు (ఫైల్)

మండలంలోని ఈదుమూడి గ్రామానికి చెందిన మాజీ వైస్ ఎంపిపి కొండ్రగుంట రంగారావు గుండె పోటుతో గురువారం మృతి చెందారు . ఈయన టీడీపీలో చురుకై న పాత్ర పోషించారు. గతంలో జడ్పి టిసిగా పటీ చేసి ఓటమి పాలయ్యారు. అ నంతరం ఎంపిపి రేస్లో ఎంపిటిసిగా పోటీ చేసి గెలుపొందా రు. ఈ పోటీలో చివరికి వైస్ ఎంపిపిగానే కొనసాగారు.

డ్రగ్స్కు విద్యార్థులు దూరంగా ఉండాలి

ప్రజాశక్తి-తాళ్ళూరు

విద్యార్థులు డ్రగ్స్, చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని దర్శి డిఎస్పి బి.లక్ష్మీనారాయణ అన్నారు. గురువారం మండలంలోని తూర్పుగంగవరం ఉన్నత పాఠశాలలో విద్యార్థులు తల్లిదండ్రులతో ఆత్మీయ సమావేశం ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రసాద్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా పాల్గొని డిఎస్పి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ విద్యార్థులు విద్యార్థి దశలోనే తల్లిదండ్రుల వద్ద మంచిగా విద్యాబుద్ధులు నేర్చుకొని తర్వాత గురువుతో చెప్పిన మాటలు విని విద్య పట్ల శ్రద్ధతో అంకితభావంతో చదివి మంచి మార్కులు తెచ్చుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులకు ఎంఇఓలు జి.సుబ్బయ్య, ఎల్.సుధాకర్ మొక్కలు పంపిణీ చేశారు.

మన పిల్లలే.. మన దేశ సంపద..

రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్

ప్రజాశక్తి-మేదరమెట్ల, బాపట్ల జిల్లా

మన పిల్లలే మన దేశ సంపద అని, ఈ విషయాన్ని గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు విద్యాభివృద్ధికి విశేషంగా కషి చేస్తుందని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు.కొరిశపాడు మండలం మేదరమెట్ల గ్రామ జడ్‌పి ఉన్నత పాఠశాలలో మెగా పేరెంట్స్ అండ్ టీచర్స్ సమావేశం 2.0 గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పాఠశాలల్లో ఏమైనా సమస్యలు ఉంటే తమ దష్టికి తీసుకు వచ్చినట్లయితే పరిష్కారానికి కషి చేస్తానని తెలిపారు. మెరుగైన విద్య కోసం విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాటలు వేస్తున్నారని తెలిపారు. విద్యార్థులు భవిష్యత్తు కోసం తల్లికి వందనం పథకం ద్వారా తల్లుల ఖాతాలో నగదు జమ చేసినట్లు తెలిపారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేనప్పటికీ ఇచ్చిన ప్రతి హామీని కూటమి ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. జిల్లా కలెక్టర్ జె .వెంకట మురళి మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థుల భవిష్యత్తు కోసం ప్రభుత్వం అనేక సదుపాయాల కల్పిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు వాటిని సద్వినియోగం చేసుకొని చదువులో రాణించాలన్నారు. అనంతరం మేదరమెట్ల తమ్మవరం, సోమవపాడు జిల్లా పరిషత్ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థినులు సైకిళ్లను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డిఒ చంద్రశేఖర్, ఎంపిపి సాధినేని ప్రసన్నకుమారి, ఎంపిడిఒ రాజేశ్వరి, తహాశీల్దారు సుబ్బారెడ్డి, డిఇఒ పురుషోత్తం, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అంజినిదేవి, మండల స్థాయి అధికారులు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.



రేపల్లెలో మాట్లాడుతున్న మంత్రి అనగాని సత్య ప్రసాద్

రేపల్లె : విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లితండ్రులు, పూర్వ విద్యార్థులు, దాతలను ఒకే వేదికపై ఆత్మీయంగా కలిపే పాఠశాల పండుగ కార్యక్రమం పేరెంట్-టీచర్స్ మీటింగ్ రాష్ట్ర రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. రేపల్లె మున్సిపల్ ఉన్నత పాఠశాలలో మెగా పేరెంట్స్, టీచర్స్ మీటింగ్ 2.0 సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి సత్యప్రసాద్ ఈ కార్యక్రమం ద్వారావిద్యార్థుల భవిష్యత్తు నిర్మాణంలో తల్లితండ్రులు, ఉపాధ్యాయులు, సమాజం కలిసి పనిచేసే సంస్కృతిని స్థాపించడమే లక్ష్యం అన్నారు. గత ప్రభుత్వం యొక్క నిర్లక్ష్య విధానాల వల్ల బలహీనపడిన విద్యా వ్యవస్థను బలోపేతం చేయడం కోసం రాష్ట్ర విద్యా శాఖా మంత్రి నారా లోకేష్ అహోర్నిశలు పని చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డిఒ రామలక్ష్మి, తహాశీల్దారు శ్రీనివాసరావు మున్సిపల్ చైర్మన్ కట్టా మంగా, పంతాని మురళీధర్ రావు, గూడపాటి శ్రీనివాసరావు టిడిపి నాయకులు కార్యకర్తల పాల్గొన్నారు.

చీరాల : కూటమి ప్రభుత్వం విద్యార్థుల బంగారు భవిష్యత్తు కోసం బడివైపు అడుగులు వేస్తుందని, విద్యా వ్యవస్థను బలోపేతం చేయడమే లక్ష్యంగా మంచి కార్యక్రమాలను అమలు చేస్తోందని ఎమెమ్మల్యే మద్దులూరి మాలకొండయ్య

మేదరమెట్లలో మాట్లాడుతున్న మంత్రి గొట్టిపాటి రవికుమార్

తెలిపారు. చీరాల జాండ్రపేటలోని బివి అండ్ బివిఎన్ పాఠశాలలో పేరెంట్స్-టీచర్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యా వ్యవస్థను బలోపేతం చేసేందుకు ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ లు అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధురాలు డొక్కా సీతమ్మ పేరుతో అమలు చేయడం సంతోషకరమన్నారు. ఈ సందర్భంగా స్కూల్ ఆవరణంలో విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో కలిసిమెక్కలు నాటారు. అనంతరం విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. అనంతరం పట్టణంలోని ప్రభుత్వ మహిళా జూనియర్ కళాశాలలో నిర్వహించిన పేరెంట్స్, ఉపాధ్యాయులు సమావేశానికి ఎమెమ్మల్యే హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తనయుడు మద్దులూరి గౌరీ అమర్‌నాథ్, ఆప్కో చైర్మన్ సజ్జ హేమలత, ఎఎంసి చైర్మన్ కౌతరపు జనార్థన్, కూటమి నాయకులు, , అధికారులు,స్కూల్ ప్రిన్సిపల్, అధ్యాపకులు పాల్గొన్నారు.

బాపట్ల : మెరుగైన విద్యా ప్రమాణాల వెలుగులతోనే పేదరికం అనే చీకట్లను తరిమికొట్టగలమని బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ అన్నారు. స్థానిక సరస్వతీ మెమోరియల్ బాలికల ఉన్నత పాఠశాలలో మెగా పేరెంట్ - టీచర్స్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చరిత్రలో ఈ రకంగా పేరెంట్ టీచర్స్ మీటింగ్ ఏర్పాటు చేసి విద్యా ప్రమాణాలు మెరుగుపరచడంతో పాటు విద్యార్థుల తల్లిదండ్రుల్లో చదువు పట్ల మరింత ఆసక్తిని కల్పించే విధంగా పిటిఎం సమావేశాలు ఏర్పాటు చేసిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కిందన్నారు.|అనంతరం విద్యార్థులకు మొక్కలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు ఎస్. నిరంజన్, డి. ప్రసాదరావు, ఎస్‌ఎంజి హై స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు, జనసేన పార్టీ సమన్వయకర్త నామన వెంకట శివన్నారాయణ, బాపట్ల పట్టణ అధ్యక్షుడు

నగరంలో సమావేశానికి హాజరైన విద్యార్థుల తల్లిదండ్రులు

గొలపల శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, కూటమి నాయకులు పాల్గొన్నారు

వేమూరు : విద్యార్థుల సమగ్ర అభివృద్ధి కోసం తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కలిసి పనిచేయాలని ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు తెలిపారు. మండల పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేట్ ఎయిడెడ్, అన్‌ఎయిడెడ్ పాఠశాలలు మరియు జూనియర్ కాలేజీల్లో మెగా పిటిఎం 2.0 కార్యక్రమం గురువారం నిర్వహించారు. జంపని గ్రామంలో నిర్వహించిన ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా రెండు కోట్ల మందితో పిటిఎం 2.0 కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు.తల్లిదండ్రులు తమ పిల్లల భవిష్యత్తు కోసం బడికి ఒక అడుగు వేయాలని పేరెంట్స్ - టీచర్స్ మీటింగ్‌లు తల్లిదండ్రులకు పిల్లల విద్యా పురోగతిపై అవగాహన కల్పిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన ప్రధానో పాధ్యాయులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు మరియు విద్యార్థులకు ఎమ్మెల్యే అభినందనలు తెలిపారు.

యద్దనపూడి : మండల పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో మెగా పేరెంట్స్ డే నిర్వహించారు. మండల పరిధిలోని అనంతరం కెవివిఆర్ జిల్లా పరిషత్ ఉన్నత

వేమూరులో మొక్కలు అందజేస్తున్న ఎమ్మెల్యే ఆనంద్‌బాబు

పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు రాఘవరెడ్డి మాట్లాడుతూ విద్యార్థి దశలోనే ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకోవాలని సూచించారు. అనంతరం విద్యార్థుల తల్లిదండ్రులకు వివిధ రకాల ఆటల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన

యద్దనపూడిలో ఆటల పోటీల్లో పాల్గొన్న విద్యార్థుల తల్లిదండ్రులు

సంస్కతిక నిర్వహించిన సాంస్కతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకర్షించాయి. ఈ కార్యక్రమంలో యద్దనపూడి గోపి, ప్రధానోపాధ్యాయులు రామమోహన్ రావు, రావి శ్రీనివాసరావు, రవికుమార్, లక్ష్మినారాయణ, యోహాన్, కష్ణారెడ్డి, శ్రీనివాసరావు,జి. శ్రీనివాసరావు, రజిని, ప్రసన్న, అంకమ్మరావు, విద్యార్థుల తల్లిదండ్రులు రాజశేఖర్, సుబ్బారావు, శామ్యూల్ అంజలి, పద్మ సునీత,ప్రసన్న, విద్యార్థులు పాల్గొన్నారు.

నగరం : గురుపౌర్ణిమ సందర్భంగా మండల పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో పేరెంట్స్-టీచర్స్ మీటింగ్ నిర్వహించినట్లు ఎంఇఒ-2 రామాంజనేయులు తెలిపారు. మండల పరిధిలోని 89 ప్రైవేట్, ప్రభుత్వ పాఠశాలల్లో సమావేశాలు నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ఇలాంటి సమావేశాల ద్వారా విద్యార్థుల పరిస్థితులపై తల్లిదండ్రులకు అవగాహన కలుగుతుందన్నారు. ఉపాధ్యాయులతో కలిసి పిల్లల భవిష్యత్తు మెరుగుపడేందుకు తగిన చర్యలు తీసుకునే అవకాశం ఉంటుదన్నారు.

బాపట్లలో విద్యార్థులకు మొక్కలు అందజేస్తున్న ఎమ్మెల్యే నరేంద్ర వర్మ

చీరాలలో విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న ఎమ్మెల్యే మాలకొండయ్య

ఎంపిపిని సన్మానిస్తున్న అధికారులు

ఎంపిపికి సన్మానం

ప్రజాశక్తి- భట్టిప్రోలు

గురువులను సన్మానించుకోవడం, పూజించటం ప్రతి ఒక్కకీ బాధ్యత అని ఎంపిడిఒ వెంకటరమణ తెలిపారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి డివి,లలిత కుమారిని కార్పెంటర్ అసోసియేషన్ అధ్యక్షుడు కోడూరు వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో గురువారం సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ పరిపాలనాధికారి సిహెచ్.జలజ, ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇ శివకష్ణ, నాయకులు మల్లేశ్వరరావు, ఉపాధ్యాయుడు రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

12న పూర్వవిద్యార్థుల సమ్మేళనం

ప్రజాశక్తి- ఇంకొల్లు

ఇంకొల్లు మండలం గంగవరం గ్రామంలోని వల్లేటి కృష్ణయ్య ఉన్నత పాఠశాలలో ఈ నెల 12న పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు స్కూల్ చైర్మన్ వల్లేటి కష్ణయ్య తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు. విశిష్ట అతిథులుగా రాష్ట్ర ఎండోమెంట్ కమిషనర్ రామచంద్ర మోహన్ , మాజీ ఎమ్మెల్సీ కెఎస్. లక్ష్మణ్, బాపట్ల, ప్రకాశం జిల్లాల విద్యాశాఖ అధికారులు పురుషోత్తం,ఎస్.కిరణ్ కుమార్, ఇంకొల్లు మండల విద్యాశాఖ అధికారులు అజయ్‌బాబు, శ్రీనివాసరావు, స్కూల్ కరస్పాండెంట్ ఎం.శీనివాసరావు, స్థానిక సర్పంచి బెల్లం సుధాకర్, ఎంపిటిసి రాజగోపాల్ రెడ్డి తదితరులు హాజరు కానున్నట్లు తెలిపారు.

చిన్నారులకు స్వీట్లు పంపిణీ

ప్రజాశక్తి - ఒంగోలు సిటీ

దోస్తీ ఫౌండేషన్ చైర్మన్ షేక్ మహబూబ్ ఆధ్వర్యంలో ఒంగోలు భాగ్యనగర్‌లోని ప్రభుత్వ బధిరుల పాఠశాల విద్యార్థులకు గురువారం స్వీట్లు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మహబూబ్ మాట్లాడుతూ దోస్తీ ఫౌండేషన్ గత పది సంవత్సరాల నుంచి నిస్సహాయులైన పేదలకు వైద్య ఖర్చులకు జీవనోపాధికి ఆర్థికంగా అండగా నిలుస్తున్నట్లు తెలిపారు. మానవతా సేవా సంస్థ అధ్యక్షుడు మారెళ్ళ సుబ్బారావు మాట్లాడుతూ దోస్తీ ఫౌండేషన్ కరోనా కాలంలో పేదలకు బియ్యం నిత్యావసర వస్తువులు అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నత్తల శ్రీనివాసరావు. పాఠశాల ప్రిన్సిపల్ ఎస్‌కె. మస్తాం వలి,. నిర్మలాదేవి, విజయ్‌కుమారి పాల్గొన్నారు.

క్షయ వ్యాధిని సమూలంగా రూపుమాపాలి : ఎమ్మెల్యే

ప్రజాశక్తి బాపట్ల

క్షయ వ్యాధిని సమూలంగా రూపుమాపాలని బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ తెలిపారు. జాతీయ క్షయ వ్యాధి నిర్మూలన కార్యక్రమంలో భాగంగా టిబి నిర్మూలన ప్రచార వాల్ పోస్టర్లను సరస్వతీ మెమోరియల్ బాలికల ఉన్నత పాఠశాలలో ఎమ్మెల్యే గురువారం ఆవిష్కరించారు. అనంతరం పేరెంట్ టీచర్ సమావేశంలో ఎమ్మెల్యే పాల్గొని నరేంద్ర వర్మ మాట్లాడారు. టిబి నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. టిబి రహిత దేశంగా చేయాలన్న సంకల్పంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు క్షయ వ్యాధికి ఉచితంగా చికిత్స అందిస్తున్నాయన్నారు. అనంతరం టిబి రోగులకు దాతల సహకారంతో న్యూట్రిషన్ కిట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా టిబి,లెప్రసీ , ఎయిడ్స్ నివారణ అధికారి, వైద్యాధికారులు, వైద్య ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విద్యావ్యవస్థలో సమూల మార్పులకు శ్రీకారం

మెగా పేరెంట్స్, టీచర్స్ మీటింగ్‌లో ఎంపీ మాగుంట

ప్రజాశక్తి-కనిగిరి

ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం అని ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి, కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి లు తెలియజేశారు. కనిగిరి మండలం కంచర్లవారిపల్లి జడ్పీ ఉన్నత పాఠశాల, కనిగిరి పట్టణంలోని జడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో గురువారం జరిగిన మెగా పేరెంట్స్ మీటింగ్ కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. విద్యార్థులకు విద్యాసామాగ్రిని పంపిణీ చేశారు. ప్రభుత్వం విద్యకు ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. తక్కెలపాడు ఎస్సీ కాలనీలో జరిగిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ అభివృద్ధి అధికారి శ్రీనివాసరెడ్డి, మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్, మున్సిపల్ కమిషనర్ పి కృష్ణమోహన్ రెడ్డి, డీసీఎంఎస్ చైర్మన్ శ్యామల కాశిరెడ్డి, టిడిపి నాయకులు యారవ శ్రీనివాసులు, పిచ్చల శ్రీనివాసరెడ్డి, ముచ్చుమారి చెంచిరెడ్డి, ఈర్ల కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

కనిగిరి పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో ప్రిన్సిపల్ పి రమణారెడ్డి అధ్యక్షతన జరిగిన మెగా పేరెంట్స్ మీటింగ్ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్, జడ్పిటిసి మడతల కస్తూరి రెడ్డి, ఎంపీపీ దంతులూరి ప్రకాశంలు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. పట్టణంలోని గిరిజన గురుకుల పాఠశాలలో ప్రిన్సిపల్ గురుస్వామి అధ్యక్షతన జరిగిన మెగా పేరెంట్స్ మీటింగ్ కార్యక్రమంలో ఎన్ హెచ్ ఆర్ సి నేషనల్ కన్వీనర్ గుత్తి శ్రీధర్, మానవతా సంస్థ జిల్లా చైర్మన్ సోమిశెట్టి శ్రీనివాసులు, ఎస్ఎంసి చైర్మన్ పుల్లారావులు ఓకే అది పాల్గొన్నారు.

కొమరోలు: ఎన్డీయే కూటమి పాలనలో విద్యావ్యవస్థలో సమూల మార్పులకు శ్రీకారం చుట్టారని గిద్దలూరు శాసన సభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి పేర్కొన్నారు. కొమరోలు మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, జూనియర్ కళాశాలలో జరిగిన మెగా పేరెంట్స్, టీచర్స్ మీటింగ్‌లో ఎమ్మెల్యే అశోక్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, విద్యార్థులు ఎమ్మెల్యేకి ఘన స్వాగతం పలికారు. మొదటగా సరస్వతీ దేవి విగ్రహానికి పూలమాల వేసి పూజలు నిర్వహించిన అనంతరం సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నాడు వైసీపీ పాలనలో విద్యావ్యవస్థను నిర్వీర్యం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కె.శివనాగేశ్వరరావు, సద్గుణరావు, ఎంఈఓ బొర్ర వెంకటరత్నం, కావడి వెంకటేశ్వర్లు, ఎంపీపీ కామూరి అమూల్య, తహసీల్దార్ భాగ్యలక్ష్మి, మండల పార్టీ అధ్యక్షులు బోనేని వెంకటేశ్వర్లు, గోడి ఓబుల్ రెడ్డి, సొసైటీ బ్యాంకు చైర్మన్ బిజ్జం రవీంద్రా రెడ్డి, డైరెక్టర్లు బిజ్జాల తిరుమల రెడ్డి, షేక్ హసీన పాల్గొన్నారు..

కొండపి: విద్యారంగాన్ని గాడిలో పెట్టేందుకు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు కృషి చేస్తున్నారని మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య తెలిపారు. గురువారం కొండపి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ యం.వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. కళాశాలలో తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు నిర్వహించిన వివిధ రకాల ఆటల పోటీలలో ఆయన ప్రారంభిచారు. ఆటల పోటీలలో విజేతలకు బహుమతులు అందచేశారు. కొండేపి మండలం ప్రత్యేక అధికారి శ్రీనివాస ప్రసాద్ కె.ఉప్పలపాడు ఉన్న త పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శీలం శ్రీనివాసరావు, యంఈవో2 రామారావు, నాయకులు నరసారెడ్డి, సోమయ్య, ఎ.వెంకటరావు, మారెడ్డి సుబ్బారెడ్డి, పాల్గొన్నారు.

టంగుటూరు: మండలంలోని తూర్పునాయుడుపాలెం హైస్కూల్‌లో జరిగిన కార్యక్రమంలో దామచర్ల సత్య పాల్గొన్నారు. ముందుగా సరస్వతి దేవి విగ్రహానికి పూలమాల వేసి ప్రోగ్రెస్ కార్డులు విద్యార్దులకు పంపిణీ చేశారు. విద్యామిత్ర కిడ్స్ ప్యానల్ పని తీరు పరిశీలించారు. ఈ పాఠశాలలో చదివివన విద్యార్దులు విదేశాలలో ఉన్నత చదువులు చదివి, ఉన్నత పదవులలో కొనసాగుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ జి.ఆంజనేయులు, హెచ్ఎం సుధారాణి, నాయకులు పాల్గొన్నారు.

శింగరాయకొండ: శింగరాయకొండలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులం బాలికల పాఠశాల, జూనియర్ కాలేజీలో గురువారం నిర్వహించిన మెగా పేరెంట్స్ అండ్ టీచర్స్ ఆత్మీయ సమావేశానికి జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాదక ద్రవ్యాల వలన జరిగే దుష్పరిణామాలు, సైబర్ నేరాలు, రోడ్ సేఫ్టీపై అవగాహన కలిగి వుండాలన్నారు. సమాజం పట్ల బాధ్యతను గుర్తెరిగి ప్రవర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు డిఎస్పీ రాయపాటి శ్రీనివాసరావు, ఐటి కోర్ సీఐ సూర్యనారాయణ, టంగుటూరు ఎస్ఐ నాగమలేశ్వరావు, స్కూల్ ప్రిన్సిపాల్ రమాదేవి పాల్గొన్నారు.

యర్రగొండపాలెం: యర్రగొండపాలెం ఎంపిడివో బండారు శ్రీనివాసులు ముగ్గురు విద్యార్థులను దత్తత తీసుకొని తన గొప్పతనాన్ని చాటుకున్నారు. గురువారం యర్రగొండపాలెం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన మెగా పేరెంట్స్ మీట్ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన తల్లిదండ్రులు లేని 6వ తరగతి చదువుతున్న డి సైదాబి, 9వ విద్యార్థి పి.సురక్షిత, పి.శివాజీలను దత్తత తీసుకుంటున్నట్లు ప్రకటించారు. అన్ని విషయాల్లో వారి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఎంపీడీఓ బండారు శ్రీనివాసులును ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు అభినందించారు.

వెలిగండ్ల: బలమైన విద్యా పునాదిని ఏర్పాటు చేయటం కోసమే తల్లిదండ్రుల ఉపాధ్యాయులు ఆత్మ సమావేశం ఏర్పాటు చేసినట్లు జిల్లా జడ్పిటిసిల సంఘ అధ్యక్షుడు మరియు వెలిగండ్ల జడ్పిటిసి గుంటక తిరుపతిరెడ్డి అన్నారు. గురువారం వెలిగండ్ల హైస్కూల్, కేజీబీవీలో జరిగిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. కేజీబీవీలో ఒక సబ్జెక్టు టీచర్ లేనందున బోధన చేయటానికి నెలకు రూ.15 వేల ఆర్థిక సహాయం అందజేశారు. జడ్పిటిసి గుంటక తిరుపతిరెడ్డికి ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శాతవాడి సురేష్ బాబు, ప్రధానోపాధ్యాయురాలు షేక్ గౌసియా బేగం, ఎస్ఓ శ్రీరామ సుశీల పాల్గొన్నారు.

నాగులుప్పలపాడు: మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో గురువారం విద్యార్దుల తల్లిదండ్రులు ఉపాధ్యాయులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. నాగులుప్పలపాడు హైస్కూల్‌లో జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే బిఎన్ విజయకుమార్ పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలలో క్వాలిపై టీచర్లచే నాణ్యమైన విద్యనందించడం జరుగుతుందన్నారు. చేకూరపాడు ఒరియంటల్ హైస్కూల్‌లో పూర్వవిద్యార్థుల అసోషియన్ సభ్యులు ప్రసాద్, తారక్ నాద్, బాబూరావు, ఆంజనేయులు, అమరవాణి, మాధవీలత, వీరయ్య కోదండపాణి తదితరులు కంప్యూటర్, ప్రింటరు అందజేశారు. ఈ కార్యక్రమంలో నాగులుప్పలపాడులో మాజీ జడ్పి వైస్ చైర్మన్ మారెళ్ళ వెంకటశేషయ్య, టిడిపి మండల అధ్యక్షులు తేళ్ల మనోజ్, తహశీల్దార్ ప్రవీణ్ కుమార్, పశుక్షేత్రం డిడి ఇన్‌చార్జి జెడిఎ రవి, పాల్గొన్నారు.

దొనకొండ: విద్యాభివృద్ధే ధ్యేయంగా రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏడాది పాల నలో విప్లవాత్మక మార్పులతో ముందుకు సాగుతుందని దర్శి నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి పేర్కొన్నారు. దొనకొండలోని కెజీబీవీ, జడ్పీ పాఠశాల, ప్ర భుత్వ జూనియర్ కాలేజీల్లో గురువారం నిర్వహించిన పేరెంట్స్‌డే కార్యక్రమాల్లో ఆమె పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమాల్లో ఎంపీడీవో వసంతరావునాయక్, ఎంఈవో సాంబశివరావు, హెచ్ఎం రామాంజనేయులు, ప్రిన్స్‌పల్ ధనుముని, మండల టీడీపీ అధ్యక్షుడు మోడి ఆంజనేయులు, నాయకులు శివకోటేశ్వరరావు, మోడి వెంకటేవ్వర్లు పాల్గొన్నారు.

మొక్క నాటుతున్న ఎంపి మాగుంట

ప్రోగ్రెస్ కార్డులు అందజేస్తున్న సత్య

మాట్లాడుతున్న ఎమ్మెల్యే అశోక్ రెడ్డి

మాట్లాడుతున్న ఎమ్మెల్యే బిఎన్

వెలిగండ్లలో మాట్లాడుతున్న జడ్పీటీసీ తిరుపతిరెడ్డి

12న యూటీఎఫ్ విద్యా సదస్సు

ప్రజాశక్తి-చీమకుర్తి

చీమకుర్తి మండల యుటిఎఫ్ శాఖ ఆధ్వర్యంలో ఈనెల 12వ తేదీ మండల విద్యా సదస్సు నిర్వహిస్తున్నట్లు యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి నల్లూరి వెంకటేశ్వరరావు, జిల్లా కోశాధికారి చిన్న స్వామి, మండల అధ్యక్ష, కార్యదర్శులు ఎస్ ఎస్ కే అక్బర్, చలువాది శ్రీనివాసరావు, కోశాధికారి పర్వతం వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. పాటి మీద పాలెం పాఠశాలలో విద్యా సదస్సు కరపత్రాలను ఆవిష్కరించి మాట్లాడుతూ విద్యారంగంలో వస్తున్న మార్పులు, భవిష్యత్ కార్యాచరణపై చర్చించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో యుటిఎఫ్ మండల గౌరవ అధ్యక్షులు మన్నం శ్రీనివాసరావు, కోశాధికారి పర్వతం వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు సంజీవరావు, పొత్తూరి రమేష్, బొడ్డు బ్రహ్మయ్య, బి ఆంజనేయులు, మల్లికార్జున, శ్రీనివాసులు, ఎస్ కె శిలార్, ఎస్వీ సంజీవి, వాకా కవిత, ఏం విజయలక్ష్మి, ఆర్ ఎన్ శివకుమారి పాల్గొన్నారు.

రైల్వే స్టేషన్ నిర్మాణ పనులు వేగవంతం చేయాలి

ప్రజాశక్తి-కనిగిరి

నడికుడి-శ్రీకాళహస్తి రైల్వే లైన్ నిర్మాణ పనులలో భాగంగా కనిగిరి రైల్వే స్టేషన్ నిర్మాణ పనులను గురువారం ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులు రెడ్డి, కనిగిరి శాసన సభ్యులు ముక్కు ఉగ్రనరసింహారెడ్డిలు పరిశీలించారు. రైల్వే అధికారులు, ఇంజినీరింగ్ విభాగం ప్రతినిధులతో చర్చించారు. ఇప్పటివరకు జరిగిన పనులు, మిగిలిన దశల గురించి సమగ్ర సమాచారం తెలుసుకున్నారు. ఎంపీ మాగుంట మాట్లాడుతూ కనిగిరి ప్రాంత ప్రజలకి ఇది ఎన్నో ఏళ్ల కల. ఈ రైల్వే లైన్ ద్వారా ప్రజల ఆర్థిక, సామాజిక అభివృద్ధికి దోహదపడుతుందన్నారు. రైలు కనిగిరి వరకు రావడం ద్వారా కొత్త వాణిజ్య అవకాశాలు, రవాణా సౌకర్యాలు కలుగుతాయన్నారు. కనిగిరి ప్రాంతం అభివృద్ధి దిశగా మరింత ముందుకు వెళ్తుందన్నారు. రైల్వే ప్రాజెక్టు త్వరితగతిన పూర్తవడం ద్వారా కనిగిరి ప్రాంత ప్రజలకు అనేక రకాల ప్రయోజనాలు లభిస్తాయని,రవాణా సౌకర్యాలు విస్తరిస్తాయని తెలిపారు. ఎమ్మెల్యే ఉగ్ర మాట్లాడుతూ రైల్వే ప్రాజెక్టు వేగంగా పూర్తి కావడం కోసం అవసరమైన సహకారం అందిస్తున్నామన్నారు. రైల్వే లైన్ పనుల్లో వేగం పెంచి, ప్రాజెక్టును నిర్దిష్ట గడువులో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. రైల్వే అధికారులు దిబ్బయ్య, జగదీష్, డీసీఎంఎస్ చైర్మన్ శ్యామల కాశిరెడ్డి,యారవ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

నిర్మాణ పనులు పరిశీలిస్తున్న ఎంపీ మాగుంట, ఎమ్మెల్యే ఉగ్ర

సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ

ప్రజాశక్తి-టంగుటూరు

సీఎంఆర్ఎఫ్ పేదల ప్రాణాలకు అండగా నిలుస్తుందని మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి అన్నారు. తూర్పు నాయుడుపాలెంలోని క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. రైతుల పరామర్శ పేరుతో జగన్ చేసిన నాటకాలన్నీ ప్రజల ముందు బట్టబయలయ్యాయని తెలిపారు.

చెక్కు అందజేస్తున్న మంత్రి స్వామి

గురుకుల విద్యార్థులకు ఉచిత కోచింగ్

ప్రజాశక్తి-టంగుటూరు

అంబేద్కర్ గురుకులాలు, గిరిజన గురుకులాలు, ఎస్సీ సంక్షేమ వసతి గృహాల విద్యార్థులకు నారాయణ విద్యా సంస్థల సహకారంతో ఉచిత ఐఐటీ, నీట్ లాంగ్ టర్మ్ కోచింగ్ ఇవ్వనున్నట్లు మంత్రి స్వామి తెలిపారు. మండలంలోని తూర్పునాయుడుపాలెంలో తన క్యాంపు కార్యాలయంలో మంత్రి మాట్లాడుతూ ఐఐటీ, నీట్‌లో అతికొద్ది మార్కుల తేడాతో ఎంబీబీఎస్, ఇంజనీరింగ్ సీట్లు సాధించలేకపోయిన 80 మంది విద్యార్థులకు ఐఐటీ, నీట్ లాంగ్ టర్మ్ కోచింగ్ నారాయణ విద్యా సంస్థలలో ఉచితంగా ఇవ్వనున్నట్లు తెలిపారు. శిక్షణ కాలంలో విద్యార్థులకు ఉచిత భోజనం, వసతి కల్పించనున్న మంత్రి తెలిపారు.

ఐఐఐటి విద్యార్థికి సత్కారం

ప్రజాశక్తి-టంగుటూరు

టంగుటూరు అరుంధతి నగర్‌లోని మహాత్మా జ్యోతిరావు పూలే బాయ్స్ హాస్టల్‌లో ఏర్పాటు చేసిన మెగా టీచర్స్ -పేరెంట్స్ ఆత్మీయ సమావేశంలో ఐఐఐటిలో సీటు సాధించిన విద్యార్థిని టంగుటూరు మాజీ సర్పంచ్ బెల్లం జయంత్ బాబు, మాజీ ఎంపీపీ చదలవాడ చంద్రశేఖర్, మాజీ ఐఆర్‌యస్ కురుగుంట్ల సెల్వాన్ రాజు శాలువా కప్పిసత్కరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు బెజవాడ వెంకటేశ్వర్లు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఏర్పాట్లను పరిశీలిస్తున్న పీఏసీ సభ్యుడు సురేష్

నేడు 'బాబు ష్యూరిటీ'పై సమావేశం

ప్రజాశక్తి-కొండపి

బాబు ష్యూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా నేడు కొండపిలో నిర్వహించే సమావేశాన్ని విజయవంతం చేయాలని మాజీమంత్రి ఆదిమూలపు సురేష్ పిలుపునిచ్చారు. సమావేశానికి సంబంధించిన ఏర్పాట్లను పార్టీ నాయకులతో గురువారం కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజవర్గ స్థాయి రీకాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టో కార్యక్రమాన్ని 11న ప్రారంభిస్తున్నామన్నారు.ా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వైసీపీ యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి, మాజీ మంత్రి ఆర్కే రోజా, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సతీష్ రెడ్డి, రీజనల్ కోఆర్డినేటర్ కారుమూరి నాగేశ్వరరావు హాజరవుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్టేట్ యూత్ వింగ్ జోనల్ ప్రెసిడెంట్ మారెడ్డి వెంకటాద్రి రెడ్డి, మాజీ జేసీయస్ కన్వీనర్ గొట్టిపాటి మురళి, నియోజకవర్గ పార్టీ బీసీ సెల్ అధ్యక్షుడు యామవరపు వీర వసంతరావు, మండల సీనియర్ నాయకులు బొక్కిసం సుబ్బారావు, వేముల రమేష్, మండవ మాలకొండయ్య, మారెడ్డి వెంకటేశ్వర రెడ్డి పాల్గొన్నారు.

అన్న క్యాంటీన్‌లో తనిఖీ

ప్రజాశక్తి-గిద్దలూరు

అన్న క్యాంటీన్లో మున్సిపల్ కమిషనర్ ఈవీ రమణబాబు తనిఖీ చేశారు. పట్టణంలోని రైల్వే స్టేషన్ సమీపంలో ఉన్న అన్న క్యాంటీన్‌ను సందర్శించి అక్కడ తింటున్న వారిని అడిగి తెలుసుకున్నారు. సాంబార్, ఇడ్లీ నాణ్యతను పరిశీలించారు. అన్న క్యాంటీన్ ఆవరణలో తాగడానికి ఫిల్టర్ వాటర్ పెట్టాలని, వేడి నీళ్లలోనే పాత్రలు ప్లేట్లు కడగాలన్నారు. మెను ప్రకారమే భోజన పదార్థాలు ఉండేలా చూడాలన్నారు.

పొగాకు బేళ్లను వెనక్కు పంపొద్దు

మంత్రి గొట్టిపాటి రవికుమార్

ప్రజాశక్తి - పంగులూరు

నాణ్యతా ప్రమాణాల పేరుతో పొగాకు బేళ్లను వెనక్కి పంపవద్దని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. పంగులూరు మార్కెట్ యార్డులోని నల్లబర్లీ పొగాకు కొనుగోలు కేంద్రాన్ని గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా పొగాకు చెక్కుల ప్రాసెసింగ్ గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. పొగాకు కొనుగోలులో వస్తున్న సమస్యల గురించి రైతులను విచారించారు. ఈ సందర్భంగా మంత్రి మార్కెట్ అధికారులతో మాట్లాడారు. పొగాకు కొనుగోలును వేగవంతం చేయాలని కోరారు. ప్రస్తుతం రోజుకు 200 బేళ్ల కొనుగోలు చేస్తున్నట్లు అధికారులు చెప్పారు. ఇలాగైతే పొగాకు కొనుగోలు పూర్తయ్యే సరికి చాల సమయం పడుతుందని, కొనుగోలును వేగవంతం చేసి రైతుల దగ్గర ఉన్న పొగాకు మొత్తం కొనుగోలు చేయాలని మంత్రి తెలిపారు. రోజుకు సుమారు 500 పైగా పొగాకు బేళ్ల

రైతులతో మాట్లాడుతున్న మంత్రి గొట్టిపాటి

కొనుగోలు చేసేలా చూడాలని అధికారులకు సూచించారు. రైతులు పండించిన పొగాకు మొత్తం కొనుగోలు చేయాలని ఉద్దేశంతో ప్రభుత్వం ఏ గ్రేడ్, బి గ్రేడ్ అని రెండు రకాలుగా విభజిస్తే సి గ్రేడ్ కూడా పెట్టించామని, అందువలన పొగాకు మొత్తం గ్రేడ్లు వారిగా కొనాలని అధికారులను ఆదేశించారు. ఇప్పటివరకు మార్టూరు మండలానికి చెందిన 8 మంది రైతులకు సంబంధించి 102 చెక్కులు, కొరిసపాడు మండలానికి సంబంధించి ఆరుగురు రైతులకు చెందిన 103 చెక్కులు, పంగులూరు మండలానికి సంబంధించి 83 మందికి చెందిన 1,035 చెక్కులు కొనుగోలు చేసినట్లు తెలిపారు. మార్క్‌ఫెడ్ అసిస్టెంట్ ప్రాజెక్టు సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ పొగాకు కొనుగోలు కేంద్రంలో టెంటు వేయని కారణంగా కొనుగోలు పెంచలేకపోతున్నామని చెప్పారు. పొగాకులో తేమ చూడటం లేదని, తేమ శాతాన్ని మిషన్ ద్వారా చూడటం లేదని తెలిపారు. రైతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని చేతి ద్వారా చూస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్క్‌ఫెడ్ జిల్లా మేనేజర్ కరుణ శ్రీ, తహశీల్దార్ .సింగారావు, ఎంపిడిఒ స్వరూప రాణి, అద్దంకి మార్కెట్ యార్డ్ సెక్రటరీ సత్యనారాయణ రెడ్డి, ఎఒ సుబ్బారెడ్డి, టిడిపి నాయకులు కర్రి వెంకట సుబ్బారావు, కుక్క పల్లి ఏడుకొండలు, రావూరి రమేష్ బాబు, పాల డెయిరీ మాజీ చైర్మన్ బాలిన రామ సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

సొసైటీ అధ్యక్షుడిగా రమేష్

ప్రజాశక్తి- బట్టిప్రోలు

భట్టిప్రోలు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్‌పర్సన్‌గా ఓలేరు గ్రామానికి చెందిన పర్చూరు రమేష్, డైరెక్టర్లుగా భట్టిప్రోలు గ్రామానికి చెందిన కొలుసు వెంకట శేషగిరిరావు, వెల్లటూరుకు చెందిన గుత్తిపాటి కష్టారావును ప్రభుత్వం నియమించింది. పిఎసిఎస్ కార్యాలయంలో సొసైటీ సిఇఒ వేములపల్లి శ్రీనివాసరావు చైర్‌పర్సన్ రమేష్, డైరెక్టర్ల చేత గురువారం ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ సొసైటీ అభివృద్ధికి చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు, ఉపాధ్యక్షుడు వాకా శేషుబాబు, నూతక్కి దినకర్ బాబు, ప్రధాన కార్యదర్శి గొట్టుముక్కల లెనిన్, నాయకులు వేములపల్లి జగన్నాధరావు, మోటూరు పుణ్య శ్రీనివాసరావు, బట్టు మల్లికార్జునరావు, కనపర్తి సుందరరావు, పాపారావు తదితరులు పాల్గొన్నారు.

సహాయనిధి చెక్కులు అందజేత

ప్రజాశక్తి - కొల్లూరు : మండల పరిధిలోని దోనేపూడి గ్రామానికి చెందిన లంక అంకమ్మ, కష్ణ నగర్ గ్రామానికి చెందిన నెరుసు నాగా ఆంజనేయులుకు ముఖ్యమంత్రి సహాయనిధి మంజూరైన చెక్కులను వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు చేతుల మీదుగా గురువారం అందజేశారు. లంక అంకమ్మకు 1,26,611, నెరుసు నాగా ఆంజనేయులు రూ.55 వేలు చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు మైనేని మురళీకష్ణ, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ కనగాల మధుసూదన్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్‌కు వినతి పత్రం ఇస్తున్న పుట్టంరాజు శ్రీరామచంద్రమూర్తి

కలెక్టర్‌కు పుట్టంరాజు వినతి

ప్రజాశక్తి -అద్దంకి : రాజధాని అమరావతిలో ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశం పంతులు స్మారక చిహ్నం ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని అభ్యర్థిస్తూ అద్దంకికి చెందిన సాహిత్యవేత్త, విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు పుట్టంరాజు శ్రీరామ చంద్రమూర్తి బాపట్ల జిల్లా కలెక్టర్ జి.వెంకట మురళికి గురువారం వినతి పత్రం అందజేశారు. దీనిపై కలెక్టర్ స్పందిస్తూ ఈ విషయాన్ని ప్రభుత్వం దష్టికి తీసుకువెళ్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు సాహితీ వక్తలు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి-పర్చూరు : సీజనల్ వ్యాధుల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని ఉప్పుటూరు హోమియో వైద్యుడు డాక్టర్ డి. చంద్రశేఖర్ తెలిపారు. గ్రామ సచివాలయం వద్ద సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ ఎప్పుడైతే కాలాలు మారుతూ ఉంటాయో అప్పుడు వాతావరణంలో ఉన్న మార్పులను బట్టి కొన్ని రకాల అంటువ్యాధులు ప్రబలుతాయని చెప్పారు. వాటి నియంత్రణ పూర్తిగా మనచేతుల్లోనే ఉందన్నారు. చికెన్ గున్యా, డెంగ్యూ, మలేరియా వంటి విష జ్వరాలు దోమ కాటు వల్లే సంభవిస్తాయని తెలిపారు. దోమలు గుడ్లు పెట్టే నీటి నిల్వలు కుంటల్లో, కొబ్బరి చిప్పల్లో, టైర్లలో, కూలర్లలో నీరు లేకుండా చూసుకోవాల్సిన బాధ్యత మనందరిపై అందరి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది, వైద్య సిబ్బంది, గ్రామస్తులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మహనీయుల విగ్రహాలు

పున: ప్రతిష్టించండి : కోన

ప్రజాశక్తి- బాపట్ల

మూడు రాష్ట్రాలకు గవర్నర్‌గా పనిచేసి, జాతీయ స్థాయి రాజకీయాల్లో సైతం ప్రత్యేకత చాటుకున్న దివంగత కోన ప్రభాకరరావు విగ్రహాన్ని బాపట్ల పాత బస్టాండ్ డివైడర్‌పై తిరిగి ప్రతిష్టించాలని కోరుతూ మాజీ ఎమ్మెల్యే కోన రఘుపతి ఆధ్వర్యంలో గురువారం భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం పాత బస్టాండ్ సెంటర్లో రోడ్డుపై బైఠాయించారు. ఈ సందర్భంగా రఘుపతి మాట్లాడుతూ బాపట్ల భగీరథుడు, రాజకీయ దురంధరుడు కోన ప్రభాకరరావు బాపట్లకు చేసిన సేవలు ఆయనను స్మరించుకునే అందుకే ఇక్కడ విగ్రహం ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజలు మహనీయులు చేసిన మంచి పనులను గుర్తు చేసుకుంటూ వారి స్ఫూర్తిని పొందాలని విగ్రహాలు ఏర్పాటు చేస్తారన్నారు. కోన ప్రభాకరరావు తమ తండ్రిగానే గాక ఆయన నియోజకవర్గానికి చేసిన అనేక ప్రజాహిత కార్యక్రమాలకు గుర్తుగా ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేయాలన్నారు. గతంలోమహనీయుల విగ్రహాలను రహదారి విస్తరణలో భాగంగా తిరిగి అక్కడే ఏర్పాటు చేస్తామని మున్సిపల్ అధికారులు తొలగించి పక్కన పెట్టారు. తిరిగి వాటిని ప్రతిష్టించాల్సిన బాధ్యత వారిపై ఉందన్నారు. విగ్రహాల ను తిరిగి ప్రతిష్టించేందుకు ఎందుకు రాజకీయం చేస్తున్నారని

రహదారిపై బైటాయించిన మాజీ ఎమ్మెల్యే రఘుపతి

ఆయన ప్రశ్నించారు. కోన ప్రభాకరరావు , ఎన్టీఆర్ ,గుర్రం జాషువా, పొట్టి శ్రీరాములు విగ్రహాలను తొలగించినట్లు తెలిపారు. ఎన్టిఆర్ విగ్రహాన్ని సైతం తెలుగుదేశం ప్రభుత్వ హయాంలోనే పక్కన పెట్టడం పార్టీ శ్రేణులకు ఆయనపై ఉన్న గౌరవానికి అద్దం పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి పట్టణ అధ్యక్షుడు కాగిత సుధీర్ బాబు, మండల అధ్యక్షుడు, మరుప్రోలు ఏడుకొండల రెడ్డి, చేజర్ల నారాయణరెడ్డి, ఎఎంసి మాజీ చైర్మన్ డి. జయరామిరెడ్డి, యువజన నాయకులు కోకిలగడ్డ చెంచయ్య, డి. జయభారత్ రెడ్డి, వైసిపి మున్సిపల్ విభాగం నాయకుడు సయ్యద్, జోగి రాజా, మల్యాద్రి, మునీర్, వైసిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఒంగోలు పట్టణంలో రెండో బస్టాండ్ ఏర్పాటు చేయాలి

ప్రజాశక్తి -ఒంగోలు సిటీ

ఒంగోలు నగరంలో పెరిగిన జనాభా అవసరాల కనుగుణంగా రెండో ఆర్‌టిసి బస్టాండ్‌ను ఏర్పాటు చేయాలని ఒంగోలు సిటిజన్ అసోసియేషన్ అధ్యక్షుడు కొల్లా మధు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావుకు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఎమ్మెల్యేకు ఓ లేఖ రాశారు. 1970లో జిల్లా ఏర్పడిన అనంతరం 1987లో టిడిపి ప్రభుత్వం అధికారం చేపట్టిన తరువాత అప్పటి ముఖ్యమంత్రి ఎన్‌టి.రామారావు బస్టాండ్ నిర్మించినట్లు అందులో పేర్కొన్నారు. 2011 ప్రకారం జిల్లా జనాభా 33, 92,764 ఉన్నారని, పట్టణ జనాభా ప్రస్తుతం 3.5 లక్షలు ఉన్నారని తెలిపారు. రాబోవు కాలంలో నాలుగు లక్షలకు పెరిగే అవకాశం ఉందన్నారు. ప్రస్తుతం ట్రాఫిక్ రద్దీ పెరిగిందని, ఈ నేపథ్యంలో రెండో బస్టాండ్ ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఆ దిశగా చర్యలు తీసుకోవాలని కోరారు.

నివాళులర్పిస్తున్న నాయకులు

ఆదర్శప్రాయుడు ' కొండ్రగుంట'

ప్రజాశక్తి -ఒంగోలు సిటీ

కొండ్రగుంట వెంకటేశ్వర్లు వర్క్ చార్జెడ్ ఉద్యోగులకు అందించిన సేవలు మరువలేనివని సిఐటియు నాయకులు పేర్కొన్నారు. వెంకటేశ్వర్లు 16వ వర్ధంతి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నమెంట్ పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కె రామమోహన రావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు కాలం సుబ్బారావు మాట్లాడుతూ కొండ్రగుంట ఉద్యోగుల సమస్యల పట్ల నిరంతరం పోరాటం చేసిన వ్యక్తిగా పేర్కొన్నారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు చీకటి శ్రీనివాసరావు మాట్లాడుతూ కొండ్రగుంట తన ఉద్యోగ బాధ్యతలతో పాటు ఉద్యోగ సంఘ బాధ్యతలు సమర్థవంతంగా నిర్వహించినట్లు తెలిపారు. ఎస్‌జెపిఎ జిల్లా అధ్యక్షుడు అంకిరెడ్డి మాట్లాడుతూ పెన్షనర్ల పట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా రాష్ట్రంలో తొలిసారిగా ఈ నెల 15న జిల్లా కలెక్టరేట్ వద్ద ధర్నా చేపట్టినట్లు తెలిపారు. తొలుత కొండ్రగుంట విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈకార్యక్రమం లో ఎస్‌జెపిఎ రాష్ట్ర అధ్యక్షుడు బి.వై.సుబ్బారెడ్డి, ఒంగోలు బ్రాంచి గౌరవాధ్యక్షులు కె.వీరరాఘవస్వామి, ప్రధాన కార్యదర్శి పాపారావు, నాయకులు ఉద్యోగులు, పెన్షనర్లు తదితరులు పాల్గొన్నారు.

నిరవధిక సమ్మెను జయప్రదం చేయాలి : సిఐటియు

ప్రజాశక్తి- అద్దంకి

మున్సిపల్ ఇంజినీరింగ్ విభాగంలో పనిచేస్తున్న కార్మికులకు వేతనాలు పెంచాలని డిమాండ్ చేస్తూ ఈనెల 13న చేపట్టనున్న నిరవధిక సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు నాయకులు కోరారు. స్థానిక సుందరయ్య భవనంలో సిఐటియు నాయకులు పి.తిరుపతి రెడ్డి అధ్యక్షతన గురువారం రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జన విజ్ఞాన వేదిక నాయకుడు డాక్టర్ వై హనుమంతరావు మాట్లాడుతూ పట్టణంలో ప్రజలకు మౌలిక సౌకర్యాలు అందిస్తున్న మున్సిపల్ ఇంజినీర్ విభాగం కార్మికులకు కనీస వేతనం అమలు చేయకపోవడం దారుణమన్నారు. కనీస వేతనాలకు కోసం కార్మికులు ఐక్యంగా పోరాటాలకు సిద్ధం కావాలన్నారు. కార్మికులు నిరవధిక సమ్మెకు తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలిపారు. సిఐటియు నాయకుడు తంగిరాల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఇంజినీరింగ్ విభాగం కార్మికులు జీతాల పెంపుకోసం గత సంవత్సరం కాలం నుంచి దశలవారీగా పోరాటాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అయినప్పటికీ అధికారులు

మాట్లాడుతున్న తిరుపతి రెడ్డి

స్పందించడం లేదని తెలిపారు. చర్చల పేరుతో కాలయాపన చేస్తున్నారని విమర్శించారు. ఈ సందర్భంగా ధర్నాకు సంబంధించిన కరపత్రం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఇంజినీరింగ్ విభాగం అధ్యక్ష కార్యదర్శులు పి.జాను, ఉసిరిపాటి శామ్యూల్, కమిటీ సభ్యుడు మార్కు, రైతు సంఘం నాయకులు పనక రామాంజనేయులు, ఆటో వర్కర్ యూనియన్ అధ్యక్షుడు ఎస్‌కె. బాషా, ఉపాధ్యక్షుడు గణేష్, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు పి. ఆదాం, ప్రజా సంఘాల నాయకుడు నాగేశ్వరరావు పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమం లక్ష్యంగా కూటమి పాలన

ఎంపి మాగుంట శ్రీనివాసులు రెడ్డి

ప్రజాశక్తి-దర్శి

తల్లికి వందనం కింద తల్లులు ఖాతాలో నగదు వేయడం కూటమి ప్రభుత్వానికే సాధ్యమని ఒంగోలు పార్లమెంటు సభ్యుడు మాగుంట శ్రీనివాసులురెడ్డి అన్నారు. గురువారం మండలంలోని తూర్పుచౌటపాలెం గ్రామంలోని ఎస్సీ కాలనీలో మరియు శామంతపూడి గ్రామంలో గడపగడపకు సుపరిపాలన కార్యక్రమం టిడిపి ఇన్‌చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా పార్లమెంటు సభ్యుడు మాగుంట శ్రీనివాసులురెడ్డి గడపగడపకు సుపరిపాలన కార్యక్రమంలో పాల్గొని సుపరిపాలన యొక్క పథకాలను గురించి వివరించారు. అనంతరము సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్డీఏ ప్రభుత్వం సహకారంతో కూటమి ప్రభుత్వం ఏర్పడిందని నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో అన్ని పథకాలు ప్రజలకు అందుతున్నాయన్నారు. ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చెప్పిన విధంగా విద్యార్థులకు డొక్కా సీతమ్మ మధ్యాహ్నం భోజన పథకం చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా నారా లోకేష్ ఐటీ శాఖ మంత్రిగా ఇప్పటికే 8.5 లక్షల ఉద్యోగాలు వచ్చే విధంగా కంపెనీలు వచ్చినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో పేదల కోసం అన్నా క్యాంటీన్లు ఏర్పాటు చేసి అందరికీ ఐదు రూపాయలకే భోజనం పెడుతున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో దర్శి మాజీ శాసనసభ్యులు నారపుశెట్టి పాపారావు, డాక్టర్ కడియాల లలిత సాగర్, దర్శి నగర పంచాయతీ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, మండల పార్టీ అధ్యక్షుడు మారెళ్ళ వెంకటేశ్వర్లు, ఏఎంసీ చైర్మన్ దారం నాగవేణి, సుబ్బారావు, టౌన్ పార్టీ అధ్యక్షుడు పుల్లలచెరువు చిన్న, ఆ గ్రామాల నాయకులు మారం శ్రీనివాస్‌రెడ్డి, దర్శి డిస్ట్రిబ్యూట్ కమిటీ చైర్మన్ కామిరెడ్డి వెలుగొండారెడ్డి, శామంతిపూడి, నాయకులు నారాయణస్వామి, కష్ణయ్య, పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

కరపత్రాలు పంపిణీ చేస్తున్న ఎంపి మాగుంట

నాగులుప్పలపాడు: అభివృద్ధి, సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే బిఎన్ విజయకుమార్ తెలిపారు. నాగులుప్పలపాడు మండలం ఓమ్మెవరం గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా బుధవారం రాత్రి ఇంటి ఇంటికి తెలుగుదేశం కార్యక్రమం సంవత్సర కాలంలో కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి సంక్షేమం గురించి వివరిస్తూ కరపత్రాలను అందిస్తూ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో మండల సెక్రటరీ కాకర్ల లక్ష్మి వరప్రసాద్, గ్రామ పార్టీ అధ్యక్షులు కొమ్మాలపాటి సురేష్, సర్పంచ్ పాలపర్తి బాలకోటయ్య ,పార్లమెంట్ ఎస్‌టి సెల్ అధ్యక్షులు శ్రీనివాసరావు, కల్లూరి రామారావు, యూనిట్ ఇంచార్జి కోటేశ్వరరావు, పిట్టు అంజయ్య, ఎస్‌సి సెల్ అధ్యక్షులు జాన్సన్, లంబు నాగేశ్వరరావు, పిన్నిక సుబ్బారావు, వసుమల్లి నాగార్జున, కనగాల శ్రీనివాసరావు, పెంట్యాల సురేష్, కొమ్మినేని రమేష్, ఝాన్సీ, హరినాథ్, పోకూరి నాగరాజు, ఆళ్ళ నాగార్జున, ఈదర రాజా, జనసేన నాయకులు ధనుష్, సాయి చరణ్, మండవ వెంకటేశ్వర్లు, అంకిరెడ్డి, కుర్ర వీరాంజనేయులు, పీకా భైరాగి, గొళ్ల బాబురావు, వెంకటేశ్వర్లు, పైడి నాగేశ్వరావు, స్వర్ణ కిషోర్, మెట్టు సుబ్బయ్య సెల్వం, పార్వతి, పిట్టు సురేష్, వర్మ, బ్రహ్మరాజు, బాబురావు తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు వింటున్న ఎమ్మెల్యే విజయ్ కుమార్

అన్నదానం చేస్తున్న బూచేపల్లి శివ ప్రసాద్‌రెడ్డి

దర్శిలో అన్నదానం

ప్రజాశక్తి-దర్శి

మొహరం సందర్భంగా దర్శిలోని జండా చెట్టు వద్ద ముస్లింలు ఏర్పాటు చేసిన అన్నదానాన్ని జడ్పీ చైర్పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, డాక్టర్ బూచేపల్లి శివ ప్రసాద్‌రెడ్డి బుధవారం రాత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా శివప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ మొహరం పండుగ మతసామరస్యానికి ప్రత్యేకంగా అందరూ ఆచరించే పండగని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాణ్యం హుస్సేన్, మజ్నువలి, మదార్, మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థికి ఆర్థిక సాయం అందజేత

ప్రజాశక్తి-హనుమంతునిపాడు

మండలంలోని మహమందాపురం ఉన్నత పాఠశాలలో విద్యార్థికి ధర్మయ్య ఫౌండేషన్ చైర్మన్ మారెళ్ళ మల్లికార్జున్ రూ.25 వేల ఆర్థిక సాయం అందజేశారు. ఎంఈవో గుర్రం పెద్దిరాజు చేతుల మీదుగా విద్యార్థికి అందజేశారు. రానున్న విద్యా సంవత్సరంలో ధర్మయ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో పదవ తరగతి మొదటి స్థానంలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు ప్రోత్సాహాలు అందజేస్తున్నట్లు మారెళ్ళ మల్లికార్జున్ తెలియజేశారు. ముందుగా పేరెంట్స్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం రాధాకృష్ణ, విద్యా కమిటీ చైర్మన్ కొండయ్య, గ్రామస్థులు నాగిరెడ్డి, త్రిమూర్తులు, చిరంజీవి, చెన్నకేశవులు, రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు.

భోజనం ప్లేట్లు పంపిణీ

ప్రజాశక్తి-హనుమంతునిపాడు

మండలంలోని పాపిరెడ్డిపల్లి గ్రామంలోని ఎయిడెడ్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు విద్యా కమిటీ చైర్మన్ పెరుగు ముసలయ్య రూ.5 వేలు విలువైన భోజనం ప్లేట్లను గురువారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు బూత్ కన్వీనర్ కోటపాటి రమణారెడ్డి, మోడీ కృష్ణ, కండే వెంకటసుబ్బయ్య, గిద్ద వేడుకలు, మర్రి శ్రీను, కొదమల సామేలు, చిన్న, జార్జి తదితరులు పాల్గొన్నారు.

మధ్యవర్తిత్వంతో కేసుల పరిష్కారానికి కృషి

ప్రజాశక్తి-గిద్దలూరు

గిద్దలూరు కోర్టు భవనాల ప్రాంగణంలో మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మధ్యవర్తిత్వం హాలును గిద్దలూరు న్యాయమూర్తులు ఏ.ఓంకార్, కె .భరత్ చంద్ర ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో కోర్టు కేసులు త్వరగా పరిష్కరించుకోవటం కోసం మధ్యవర్తిత్వము ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. భవిష్యత్తులో అన్ని సివిల్ కేసులతో పాటు రాజీ పడదగ్గ క్రిమినల్ కేసులన్నీ మధ్యవర్తిత్వం ద్వారా రాజీ మార్గంలో పరిష్కారమవుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు బార్ అసోసియేషన్ అధ్యక్షులు పి.ఎన్.శేషశయనారెడ్డి, ఉపాధ్యక్షులు బి.ప్రకాష్, ప్రధాన కార్యదర్శి ఏ.తిరుమల ప్రసాద్, అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ డి.సంగీతరావు, సీనియర్ న్యాయవాదులు పి.రాజశేఖర్ రెడ్డి, కె.హిమశేఖర్ రెడ్డి, కె.పోలయ్య, ఎస్వి భాస్కరరావు, వివి రామిరెడ్డి, మధ్యవర్తిత్వం శిక్షణ పొందిన న్యాయవాదులు కె రవి ప్రకాష్ బాబు, యస్.కె ఉస్మాన్ షరీఫ్, సిహెచ్ పోలయ్య, సీనియర్ మరియు జూనియర్ న్యాయవాదులు, ప్యానల్ లాయర్లు, పారా లీగల్ వాలంటీర్ అద్దంకి మధుసూధనరావు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

మాట్లాడుతున్న న్యాయమూర్తి

బీసీలకు అన్ని రంగాల్లో ప్రాధాన్యం ఇవ్వాలి

ప్రజాశక్తి-పెద్దదోర్నాల : బీసీలకు అన్ని రంగాల్లో ప్రాధానత్య ఇవ్వాలని కోరుతూ ఉద్య ఫౌండర్, ప్రెసిడెంట్ మేక లలిత యాదవ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు గుమ్మా యల్లేశ్ యాదవ్‌లు హైదరాబాద్‌లో తెలంగాణ జాగతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను ఆమె స్వగృహంలో కలిశారు. ఆమె ప్రారంభించిన బీసీ ఉద్యమానికి దేశ వ్యాప్తంగా విశేష స్పందన లభిస్తోందని తెలిపారు. ఇందులో భాగంగా ఉద్య యాదవ సంఘం పెద్ద ఎత్తున ఆమెకు మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీసీలకు శాసన సభల్లో, విద్య, ఉపాధిలో 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 17న నిర్వహించనున్న రైల్ రోకో కార్యక్రమానికి ఉద్య యాదవ సంఘం సంపూర్ణ మద్దతు ప్రకటించినట్లు తెలిపారు. ఉద్యమం సమకాలీన పరిస్థితుల్లో అవసరమని చెప్పారు.

నోటు పుస్తకాలు పంపిణీ

ప్రజాశక్తి-బేస్తవారిపేట

మండలంలోని జేసీ అగ్రహారం గ్రామానికి చెందిన కీ.శే. తోట నారాయణ రెడ్డి, పెద్ద ఓబుల్ రెడ్డిల జ్ఞాపకార్థం వారి కుమారుడు హెచ్ డీఎఫ్ సీ రీజినల్ మేనేజర్ తోట కృష్ణారెడ్డి సహకారంతో స్థానిక ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు నోటు పుస్తకాలను పంపిణీ చేశారు. ఈయన గత 12 సంవత్సరాలుగా ఇదే పాఠశాల విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ చేస్తున్నట్లు ప్రధానోపాధ్యాయులు డి. మల్లికార్జున రావు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల సిబ్బంది దాత కృష్ణారెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు.

క్షయ వ్యాధి నిర్మూలన ర్యాలీ

ప్రజాశక్తి-నాగులుప్పలపాడు

నాగులుప్పలపాడు లో బధవారం ఆరోగ్యశాఖ ఆద్వర్యంలో క్షయ వ్యాధి నిర్మూలనపై అవగాహణ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో ఎమ్మెల్యే బిఎన్ విజయ కుమార్ పాల్గొని క్షయవ్యాది రహిత భారత్‌కు ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు. గ్రామంలో టిబి ముక్త్ భారత్ అభియాన్, ప్రజలందరు టిబి వ్యాధి పట్ల శ్రద్ధ వహించడం టిబి రహిత భారత్ కుసహకరించడంలో బాగస్వాములు కావాలని వైద్యబృందం సూచించారు. ఈ కార్యక్రమంలో మండల జనసేన పార్టీ ఉపాధ్యక్షులు కొణిజేటి ధనుష్, పల్లపోతు సాయిచరణ్మయ్, టీబి సూపర్‌వైజర్ చంద్రమౌళి, వైద్యశాల సూపర్‌వైజర్ శౌరయ్య, ఏఎన్‌ఎం కెవినోలియా, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

గురుపౌర్ణమి వేడుకల్లో ఎంపీ మాగుంట

ప్రజాశక్తి-కనిగిరి

కనిగిరి సాయిబాబా దేవాలయంలో ఎంపి మాగుంట శ్రీనివాసులు రెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారికి వేదపండితులు ఆశీర్వచనం అందించి సత్కరించారు. డీసీఎంస్ చైర్మన్ శ్యామల కాశిరెడ్డి, ఏఎంసీ చైర్మన్ యారవ శీను దంపతులు పూజలు నిర్వహించారు. ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం వరకు భక్తులు వేలాదిమంది స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా దేవస్థానంను పుష్పాలు పత్రాలతో సుందరంగా అలంకరించారు. బాబా అన్నసంతర్పణ కార్యక్రమంలో సుమారుగా 7 వేలు మంది భక్తులు పాల్గొన్నారు. సాయంత్రం వరకు అన్నసంతర్పణ కార్యక్రమం కొనసాగింది. కార్యక్రమంలో దేవస్థానం గౌరవ అధ్యక్షులు బోయిళ్ళ తిరుపతి రెడ్డి, కమిటీ అధ్యక్షులు కొప్పరపు సత్యాలు, కార్యదర్శి బాలు ఓబులురెడ్డి, కోశాధికారి ముచ్చర్ల ధర్మారావు, సంయుక్త కార్యదర్శి కొలిపర్తి మారుతి కుమార్, సంయుక్త కోశాధికారి వాగిచెర్ల వెంకటేశ్వర్లు, సద్గురు సాయి సేవాసమితి అధ్యక్షులు దేవకి సుబ్రహ్మణ్యం, ఉపాధ్యక్షులు తంగుటూరి గోవింద రావు, వీసీ రామశాస్త్రి, సింగరాజు మాలకొండేశ్వరరావు, మండ్లా వెంకటేశ్వర్లు, ఏసీ చెంచులు, శ్రీరాంమురళి, సాంబశివరావు కమిటీ సభ్యులు, రాచమడుగు సంజీవయ్య, మునగా ప్రసాదు, బచ్చు వెంగళరావు గుప్త, పల్లా మాలకోంఢ్రాయుడు, ఇన్నమూరి సుబ్బారావు, టీవి కృష్ణారెడ్డి, రాచళ్ళ నరేష్, పాల్వాది జయరాం, మారెళ్ళ ఉమాకాంత్, హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

సాయిబాబాని దర్శించుకున్న సత్య

ప్రజాశక్తి-టంగుటూరు

మండలంలోని జమ్ములపాలెంలో రాష్ట్ర మారిటైంబోర్డు చైర్మెన్ దామచర్ల సత్య గురువారం సాయిబాబాను దర్శనం చేసుకొని పూజలు నిర్వహించారు. పులివర్తి రాఘవయ్య సత్యాకి శాలువా కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియరు నాయకులు మక్కెన వెంకటరావు, వడ్డెళ్ళ మాధవరావు, పూనాటి వెంకటేశ్వర్లు, సూదలగుంట శ్రీహరిరావు పాల్గొన్నారు.

ట్యాబ్‌లు పంపిణీ

ప్రజాశక్తి-దర్శి

దర్శి పట్టణంలో గురువారం రిసోర్స్ పర్సన్‌లకు ట్యాబ్‌లు, బయోమెట్రిక్ డివైజ్‌లు గొట్టిపాటి లక్ష్మి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు స్వశక్తితో కుటుంబానికి భరోసాగా ఆత్మస్థైర్యంగా బతికేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు డ్వాక్రా సంఘాలు ఏర్పాటు చేశారన్నారు. అన్న క్యాంటీన్‌కు కొబ్బరికాయలు కొట్టి మాజీ ఎమ్మెల్యే పాపారావు, డాక్టర్ కడియాల లలిత సాగర్, నగర పంచాయతీ చైర్మన్ నారశెట్టి పిచ్చయ్య పునర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో దర్శి మార్కెట్ యాడ్ చైర్మన్ దారం నాగవేణి, సుబ్బారావు, మెప్మా అధికారులు సిఎంఎం కె.రఘు, సిఓ వై.రవీంద్ర, సిఓ కె.మరియమ్మ, డిఇఓ కె.సురేష్, ఆర్‌పిలు, దర్శి మున్సిపల్ కమిషనర్ మహేష్, దర్శి మండల పార్టీ అధ్యక్షులు మారెళ్ళ వెంకటేశ్వర్లు, టౌన్ పార్టీ అధ్యక్షులు చిన్న, దర్శి మున్సిపల్ వైస్ చైర్మన్ గర్నిపూడి స్టివెన్, పాల్గొన్నారు.

చెత్త సంపద కేంద్రాన్ని పరిశలిస్తున్న శ్రీనివాసరెడ్డి

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

ప్రజాశక్తి-సిఎస్ పురం

తమ పరిసరా ప్రాంతాలని పరిశుభ్రంగా ఉంచుకోవాని డియల్‌డిఓ శ్రీనివాసరెడ్డి తెలిపారు. మండలంలోని కంభంపాడు గ్రామంలో గురువారం ఆయన చెత్త సంపద కేంద్రాన్ని, వాటర్ ట్యాంక్‌ను పరిశీలించారు. గ్రామస్తులు చెత్త సంపద కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కంభంపాడు గ్రామంలో కిరాణా షాపులు హొటల్ నడుపుకునేవారు తమ పరిసర ప్రాంతాల వద్ద డస్ట్బిన్ ఏర్పాటు చేసుకొని ప్లాస్టిక్ కవర్లు అన్నింటిని అందులో పడేసి పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. గ్రామంలోని వాటర్ ట్యాంక్‌ను పరిశీలించారు. వాటర్ ట్యాంక్ చుట్టూ చెట్లు పెరిగి ఉండడంతో వాటిని పరిశుభ్రం చేయాలని సర్పంచ్‌పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. వాటర్ ట్యాంక్ వద్ద బ్లాక్ బోర్డు ఏర్పాటు చేసి ఏఏ రోజులలో ట్యాంక్ క్లీన్ చేస్తున్నారో బోర్డుపై నమోదు చేయాలన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే కందుల

విద్యార్థుల భవిష్యత్‌కు
బంగారు బాటలు వేద్దాం..
ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి

ప్రజాశక్తి-మార్కాపురం

విద్యార్థుల భవిష్యత్‌కు బంగారు బాటలు వేద్దామని తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి విజ్ఞప్తి చేశారు. పరస్పర సహకారంతో విద్యార్థుల అభివృద్ధి జరగాలన్నారు. మార్కాపురం పట్టణంలోని జడ్‌పి బాలుర ఉన్నత పాఠశాలలో ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎం.చంద్రశేఖరరెడ్డి, జడ్‌పి బాలికల ఉన్నత పాఠశాలలో ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వి.శ్రీదేవి అధ్యక్షతన గురువారం జరిగిన తల్లిదండ్రులు-ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశంలో ఎమ్మెల్యే కందుల ముఖ్యఅతిథిగా మాట్లాడారు. ఇటీవల పదోతరగతిలో 580 మార్కులకు పైగా సాధించిన స్కూళ్ల ప్రధానోపాధ్యాయులకు రూ.లక్ష నగదు ప్రోత్సాహం తన సొంత నిధితో ఇస్తానని ప్రకటించారు. అనంతరం ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులతో కలిసి ఎమ్మెల్యే కందుల భోజనం చేశారు. కార్యక్రమంలో సబ్ కలెక్టర్ సహదీత్ వెంకట్ త్రివినాగ్, ఉప విద్యాశాఖ అధికారి ఎం.శ్రీనివాసులు, ఎంఇఒలు బి.రాందాస్‌నాయక్, కె.శర్వాణి తదితరులు పాల్గొన్నారు.

బంగారు కుటుంబాల దత్తత
ఆగస్టు 15 నాటికి పూర్తి..

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

రాష్ట్రంలో ఆగస్టు 15 నాటికి బంగారు కుటుంబాలను దత్తత తీసుకునే విధంగా మార్గదర్శకులను ఎంపిక చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయా నంద్ జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. గురువారం అమరావతి సచివాలయం నుంచి జిల్లా కలెక్టర్లతో పి 4, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుపై ఏ.వి.ఆర్.ఎస్ కాల్స్ లో వచ్చిన ఫిర్యాదులు, సంక్షేమ వసతి గృహాల్లో మౌలిక సదు పాయాలు, సీజనల్ వ్యాధులు తదితరుల అంశాలపై వీక్షణ సమావేశం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ రాష్ట్రంలో పేద ప్రజలందరికీ పి4 కార్యక్రమం ద్వారా సంక్షేమ పథకాలు అందించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నారు. రాష్ట్రంలో పెన్షన్ల పంపిణీలో అవకతవకలకు పాల్పడిన సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్లను ఆయన ఆదేశించారు. వీక్షణ సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళీ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో శానిటరీ కాంప్లెక్సులు మంజూరు చేయాలని కోరారు. జిల్లా పంచాయతీ అధికారి ప్రభాకర్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ విజయమ్మ, జిల్లా గ్రామీణనీటి సరఫరా శాఖ అధికారి అనంతరాజు, జిల్లామహిళా శిశు సంక్షేమశాఖ అధికారి రాధా మాధవి తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ శాఖ అధికారుల దాడులు..
రూ.7.25 లక్షల అపరాధరుసుం విధింపు

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

బాపట్ల విద్యుత్ శాఖ అధికారులు గురువారం జరిపిన ఆకస్మిక దాడుల్లో 169 సర్వీసుల్లో పలురకాల అక్రమాలు గుర్తించి రూ 7,25,600 మేర అపరాధ రుసుం విధించారు. జిల్లా సూపరింటెండెంట్ ఇంజనీర్ జి. ఆంజనేయులు ఆధ్వర్యంలో విద్యుత్ శాఖ అధికారులు 54 బృందాలుగా ఏర్పడి ఆకస్మిక దాడులు నిర్వహించారు. ఈ దాడులలో మొత్తం 3,517 సర్వీసులు తనిఖీ చేసి, అందులో విద్యుత్ చౌర్యానికి పాల్పడుతున్న 13 మందికి రూ.65 వేలు, అనుమతికి మించి లోడ్ వాడుతున్న 138 మందికి రూ.5,26,600 అపరాధ రుసుం విధించారు. అనుమతి ఇచ్చిన కేటగిరి లో కాకుండా వేరొక కేటగిరీలో వాడుతున్న 18 మందికి రూ 1,34,000 అపరాధ రుసుం విధించారు. దాడులలో ఎస్ఈ ఆంజనేయులు, బాపట్ల ఆపరేషన్ డివిజన్ ఈఈ జి. భాస్కరరావు, విజిలెన్స్ ఈఈ మన్నెం భాస్కర్ రావు, విజిలెన్స్ డిఈ విజయశ్రీనివాస్, బాపట్ల డిఈ తోటకూర శ్రీనివాస్‌రావు, పొన్నూరు డిఈ వెంకటేశ్వర్లురావు పాల్గొన్నారు.

నేను కూడా ప్రభుత్వ పాఠశాల విద్యార్థినే..
ఇన్‌ఛార్జి కలెక్టర్ గోపాలకృష్ణ

ప్రజాశక్తి-కొత్తపట్నం

తాను కూడా ప్రభుత్వ పాఠశాల విద్యార్థినేనని ఇన్‌ఛార్జి కలెక్టర్ గోపాలకృష్ణ తెలిపారు. కొత్తపట్నం మండలం ఈతముక్కల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం మెగా పేరెంట్ టీచర్స్ మీటింగ్ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా ఇన్చార్జి కలెక్టర్ గోపాలకృష్ణ పాల్గొన్నారు. ముందుగా ప్రాంగణంలోని సర స్వతి విగ్రహానికి పూలమాలవేసి పుష్పాంజలి ఘటించారు. అనంతరం ప్రాంగణంలో మొక్కలు నాటి, పేరెంట్ - స్టూడెంట్ కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన సెల్ఫీ పాయింటులో ఆయన ఫోటో దిగారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంలో ఇన్‌ఛార్జి కలెక్టర్ గోపాలకృష్ణ మాట్లాడుతూ మారుతున్న పరిస్థితు లకు అనుగుణంగా పాఠ్యాంశాలు, బోధనా పద్ధతులను రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టడంతో పాటు విద్యార్థులకు నాణ్యమైన పుస్తకాలు, యూనిఫారం, సన్న బియ్యంతో కూడిన మధ్యాహ్న భోజనాన్ని అందిస్తున్నట్లు చెప్పారు. తాను కూడా ప్రభుత్వ

మాట్లాడుతున్న ఇన్‌ఛార్జి కలెక్టర్ గోపాలకృష్ణ

విద్యార్థినేనని, ఒకటవ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు ప్రభుత్వ పాఠశాల, కాలేజీలోనే చదువుకున్నానని, డిగ్రీ కోర్సును దూర విద్య ద్వారా ఆంధ్ర యూనివర్సిటీ నుంచి పూర్తి చేస్తానని వివరించారు. పాఠశాల స్థాయిలో ఉన్నప్పుడు స్కూల్ కు వెళ్లి రావడానికి ప్రతిరోజూ 5 కిలోమీటర్లు నడవాల్సి వచ్చేదని గుర్తు చేసుకున్నారు. అయినప్పటికీ గైర్హాజరు కాకుండా స్కూలుకు వెళ్లే వాడినని చెప్పారు. అవరోధాలను చూసి అధైర్య పడితే లక్ష్యాలను చేరుకోలేమని చెప్పారు. కార్యక్రమంలో జిల్లా పంచా యతీ అధికారి మరియు కొత్తపట్నం మండల స్పెషల్ ఆఫీసర్ అయిన గొట్టిపాటి వెంకట నాయుడు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిహెచ్ చెంచు వన్నయ్య, తహశీల్దార్ కె.శాంతి, డిప్యూటీ ఎంపీడీవో ఎస్. వేణుగోపాల కృష్ణమూర్తి, ఎంఈఓ-2 పద్మావతి, సర్పంచ్ కోటేశ్వరరావు,స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ ఛైర్మన్ శ్రీనివాసరావు, పొందూరి వెంకారెడ్డి, స్థానిక ప్రముఖులు కుంభా శ్రీనివాసరావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

హోంగార్డ్‌కు రూ.15 లక్షల బీమా

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

ప్రమాదవశాత్తూ కాలును కోల్పోయిన హోంగార్డుకు ఆర్థికంగా అండగా ఉండేందుకు రూ.15 లక్షల బీమా చెక్కును జిల్లా ఎస్పీ తుషార్ డూడి జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో గురువారం అందజేశారు. 2003లో హోంగార్డ్‌గా నియమితులైన తేళ్ల శివకుమార్ గతంలో ఉమ్మడి గుంటూరు జిల్లాలో పలు పోలీస్ స్టేషన్ల పరిధిలో విధులు నిర్వర్తించారు. ప్రస్తుతం బాపట్ల జిల్లా హెడ్‌క్వార్టర్‌లో విధులు నిర్వర్తిస్తున్నారు. 2024 అక్టోబర్ 4వ తేదీన విజయవాడ రైల్వే స్టేషన్లో రైల్వే టర్న్ డ్యూటీ ముగించుకుని బాపట్లకు తిరిగివస్తుండగా రైల్వే స్టేషన్లో ప్రమాదానికి గురయ్యారు. ఈ ప్రమాదంలో కుడి కాలు మోకాలుకు కింద భాగం తీవ్రంగా దెబ్బతిని పూర్తిగా విరిగిపోయింది. దీంతో మోకాలి కింది భాగంలోని కాలును పూర్తిగా తొలగించవలసిన పరిస్థితి వచ్చింది. కత్రిమ కాలును అమర్చారు. ఆర్థికంగా ఇబ్బందులకు గురవుతున్న హోంగార్డు కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించేందుకు శివకుమార్‌కు యాక్సిస్ బ్యాంక్ పొన్నూరు

చెక్కు అందజేస్తున్న ఎస్పీ తుషార్‌డూడీ

బ్రాంచ్‌లో ఉన్న పోలీస్ శాలరీ ప్యాకేజీ అకౌంట్ ద్వారా రూ.15 లక్షల బీమా త్వరితగతిన అందేవిధంగా జిల్లా ఎస్పీ చొరవ తీసుకున్నారు. ఈ బీమా చెక్కును యాక్సిస్ బ్యాంక్ అధికారులు జిల్లా ఎస్పీ చేతుల మీదుగా హోంగార్డ్ శివకుమార్‌కు అందజేశారు. కార్యక్రమంలో బాపట్ల ఏఆర్ డి.ఎస్.పి విజయ సారధి, హోంగార్డ్ ఆర్ఐ శ్రీకాంత్, యాక్సిస్ బ్యాంక్ అధికారులు పాల్గొన్నారు.

డ్రగ్స్‌కు యువత దూరంగా ఉండాలి
జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఆయేషా బేగం

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

నేటి యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఆయేషా బేగం విద్యార్థులకు సూచించారు. రాష్ట్ర విద్యా శాఖ ఆదేశాల మేరకు పేర్నమిట్టలోని శ్రీ ప్రతిభ కళాశాల, శ్రీ గురుదత్త పాఠశాల ప్రాంగణంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల ఆత్మీయ సదస్సు గురువారం జరిగింది. ఈ ఆత్మీయ సదస్సు 'సే నో టు డ్రగ్స్' అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయేషా బేగం మాట్లాడుతూ మాదక ద్రవ్యాలు వాడకము శారీరకంగా, మానసింగా తీవ్ర ప్రభావాలు చూపుతాయని వీటి వినియోగం, రవాణా, వాడటం చట్టబద్ధంగా నేరమన్నారు. ఒకసారి డ్రగ్ బారిన పడితే జైలు శిక్ష తప్ప మరొక మార్గం లేదన్నారు. ఎన్‌డిపిఎస్ చట్టం (1985)పై వివరించి సదస్సులోని విద్యార్థినీ విద్యార్థుల చేత మాదక ద్రవ్యాల విముక్తి కోసం ప్రతిజ్ఞ చేయించారు. 2024 2025

మాట్లాడుతున్న ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఆయేషా బేగం

విద్యాసంవత్సరంలో ప్రతిభ చూపిన విద్యార్థినీ విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. శ్రీ ప్రతిభ కళాశాల ఛైర్మన్ నల్లూరి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ విద్య ద్వారా మనిషి విజ్ఞానంతో పాటు సమాజ గౌరవాన్ని పొంది తన కుటుంబ పరిస్థితులను ఉన్నతంగా మార్చుకోవచ్చన్నారు. ఈ సందర్భంగా విద్యార్థినీ, విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ ఎ.లీనా, సబ్ ఇన్‌స్పెక్టర్ బి. అశోక్ కుమార్, సిహెచ్. గీత, పి. రవి ఆంజనేయులు, పేర్నమిట్ట సచివాలయం శానిటరీ ఇన్‌స్పెక్టర్ దాసరి వెంకటేశ్వర్లు, హెల్త్ అసిస్టెంట్ రమాదేవి, పంచాయితీ డిపార్ట్ మెంట్ విశ్రాంత ఉద్యోగి భూషణం, విద్యాసంస్థల వైస్ ఛైర్మన్ నల్లూరి సీతారామాంజనేయులు, సిఈఓ జయప్రకాష్ నారాయణ్, శ్రీ గురుదత్త విద్యాసంస్థల ప్రిన్సిపల్ శ్రీదేవి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ర్యాలీలో పాల్గొన్న న్యాయమూర్తులు

సమస్యలు పరిష్కరించే
వినూత్న ప్రక్రియ మధ్యవర్తిత్వం
జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఏ.భారతి

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

కక్షిదారులు తమ సమస్యలను వారే పరిష్కరించుకునే అవకాశం కల్పించే వినూత్న ప్రక్రియ మధ్యవర్తిత్వమని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఛైర్పన్ ఏ.భారతి పేర్కొన్నారు. రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు మధ్యవర్తిత్వంపై కక్షిదారులు, సామాన్య ప్రజానీకానికి అవగాహన కల్పించే నిమిత్తం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన వన్ కె రన్ ను జిల్లా ప్రధాన న్యాయమూర్తి ప్రారంభించారు. ఈ సందర్భంగా మీడియేషన్ టూ నేషన్ అనే స్టాల్ ని ప్రారంభించారు. ర్యాలీ అనంతరం ఒంగోలు చర్చి సెంటర్‌లో న్యాయవాదులు మానవహారంగా ఏర్పడ్డారు. కార్యక్రమంలో ఏడో అదనపు జిల్లా న్యాయమూర్తి టి.రాజా వెంకటాద్రి, అదనపు జిల్లా న్యాయమూర్తులు టి. రాజ్యలక్ష్మి, ఏ.పూర్ణిమ, పి. లలిత, జి.దీన, కె.శైలజ, సీనియర్ సివిల్ న్యాయమూర్తులు ఎస్ .హేమలత, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి షేక్ ఇబ్రహీం షరీఫ్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు బి. భాస్కరరావు, ఒంగోలు టౌన్ డిఎస్‌పి ఆర్. శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఈవిఎం గోదాము తనిఖీ

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ఒంగోలు నగరం మామిడిపాలెంలోని ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ల (ఈవిఎం) గోదాములను ఇన్‌ఛార్జి కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణ గురువారం తనిఖీ చేశారు. గోదాములకు వేసిన సీళ్లను ఆయన పరిశీలించారు. అక్కడి భద్రతా ఏర్పాట్లపై అధికారులతో ఇన్‌ఛార్జి కలెక్టర్ సమీక్షించారు. కార్యక్రమంలో కలెక్టరేట్ ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ శ్రీనివాసరావు, ఇతర రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

మాగుంటను కలిసిన 'సిపిఐ' రామకృష్ణ

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

మాగుంటతో మాట్లాడుతున్న రామకృష్ణ

ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డిని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ మర్యాద పూర్వకంగా కలిశారు. ఒంగోలు రాంనగర్ 2వ లైన్‌లోని మాగుంట కార్యాలయంలో ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డిని కలిసిన రామకృష్ణ తాజా రాజకీయ పరిస్థితులపై చర్చించారు. అనంతరం సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణకు ఎంపి మాగుంట అల్పాహారం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ, సిపిఐ నాయకులు పాల్గొన్నారు.

ఎన్ఎంఆర్‌ల వేతనాల పెంపు

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

ప్రభుత్వ శాఖల్లో వివిధ విభాగాలలో పనిచేస్తున్న ఎన్.ఎం.ఆర్.ల రోజువారీ వేతనాలను వి.డి.ఎ పాయింట్ల ఆధారంగా పెంచినట్లు కలెక్టర్ జె.వెంకటమురళి తెలిపారు. గురువారం స్థానిక కలెక్టరేట్లోని వీక్షణ సమావేశ మందిరంలో ఆయన జిల్లా స్థాయి కమిటీ సమావేశం నిర్వహించారు. వినియోగదారుల ధరల సూచిక సంఖ్య పెరుగుదల మేరకు 2025 - 26 సంవత్సరానికి వివిధ శాఖల్లో పనిచేస్తున్న ఎన్ఎంఆర్‌ల రోజువారీ వేతనాలను సవరించినట్లు కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో కార్మిక శాఖ అసిస్టెంట్ కమిషనర్ వెంకట శివప్రసాద్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.